ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె	- 9985411377

14 నుంచి ఇంధన వారోత్సవాలు

● ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్



కల్లూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14 నుంచి 20 వరకు ఇంధన వారోత్సవాలు జరుగుతాయని ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి. శివశంకర్ తెలిపారు. డిస్కం పరిధిలోని 9 జిల్లాలో 14 నుండి ఇంధన పరిరక్షణపై 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిసెంబరు 14 నుండి 19 వరకు వివిధ జిల్లాల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డిసెంబరు 14, 15 తేదిల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు, 15న వినియోగ దారులు, విద్యార్థులతో అధికారులు ర్యాలీ, 16న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఇంధన పరిర క్షణ-ఆవశ్యతకత అంశంపై క్విజ్, వక్తృత్వపు పోటీలు, 17న ఆధునిక సాంకేతికతతో వీధిదీపాల నిర్వహణ, 18న స్వయం సహాయక బృందాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలకు వర్క్‌షాప్, 19న గ్రామీణ విద్యుత్ వ్యవసాయ వినియోగదారులకు. ఆక్వా రైతులకు ఇంధన పరిరక్షణ, విద్యుత్, నీరు, వినియోగం, పంపుసెట్లు నిర్వహణపై కళాజాతా తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

సమస్యలుంటే చెప్పండి

న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి



రికార్డును పరిశీలిస్తున్న లీలా వెంకటశేషాద్రి

పత్తికొండ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జైలులో ఖైదీలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి అన్నారు. శుక్రవారం పత్తికొండలోని సబ్‌జైలును ఆయన తనిఖీచేశారు. అక్కడ రికార్డులను పరిశీలించారు. ఖైదీలతో ఆయన మాట్లాడుతూ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. న్యాయవాదులు దామోదర్ ఆచారి, వెంకటయ్య, రాజశేఖర్, దస్తగిరి పాల్గొన్నారు.

ఆర్‌యూలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు అర్బన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆర్‌యూ(రాయలసీమ యూనివర్సిటీ) డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ ఎన్.నరసింహులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోటాలో మిగిలిన సీట్లకు ఈ ప్రక్రియలో భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న ఏపీపీజీ సెట్-2025లో అర్హత సాధించిన, పీజీసెట్‌కు హాజరు కాని విద్యార్థులు ఈనెల 9వ తేదీ లోపు వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో నిర్ణీత దరఖాస్తుతో పాటు, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. 10న ఒరిజనల్స్ సర్టిఫికెట్లతో పాటు హాజరై రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజులను ఆదే రోజు చెల్లించాలని వివరించారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

రూ. కోట్లు మట్టిపాలు



జగన్నాథగట్టుపై పిల్లర్ల దశలోనే ఆగిపోయిన రాయలసీమ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ

రాయలసీమ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి కేంద్రం రూసా కింద రూ. పది కోట్లు ఇచ్చింది. జగనాథగట్టుపై ఐదు ఎకరాల్లో పనులు మొదలు పెట్టారు. గత వైసీపీ హయాంలో కాంట్రాక్టరుకు బిల్లులు ఇవ్వలేదు. పనులు చేయలేనంటూ కాంట్రాక్టరు చేతులెత్తేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అసంపూర్తి పనులపై దృష్టి సారించలేదు. నాలుగేళ్లుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. పిల్లర్ల నిర్మాణం కోసం అమర్చిన ఇనుప కడ్డీలు తుప్పు పట్టాయి. కూటమి ప్రభుత్వం కూడా ఆదే మార్గంలో వెళ్తుండడం చూసి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి క్యాంపస్ నిర్మాణానికి రూ.75 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ వివరాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

- ● ఆగిపోయిన రాయలసీమ ఇంజనీరింగ్ కాలేజీ పనులు
- ● జగన్నాథగట్టుపై రూ.10 కోట్ల రూసా నిధులతో నిర్మాణాలు
- ● వైసీపీ హయాంలో అందని బిల్లులు.. చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- ● తుప్పు పట్టిన పిల్లర్ల ఇనుప కడ్డీలు
- ● ఇంజనీరింగ్ క్యాంపస్ నిర్మాణానికి రూ.75 కోట్లు అవసరం

కర్నూలు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టుపై ఐదు ఎకరాల్లో రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. ప్రస్తుతం వర్సిటీ క్యాంపస్‌లో కొనసాగుతున్న ఈ కళాశాలలో సీఈసీ, ఈసీఈ, మెకానికల్, సివిల్, ఆర్టిఫీషియల్ ఇంజనీరింగ్ (ఏఐ) గ్రూపుల్లో దాదాపుగా 800 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతున్నారు. జగన్నాథగట్టుపై ఒక్కో బ్లాక్ 2,800 చదరపు అడుగుల విస్తీర్ణం చొప్పున 5,600 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు బ్లాకుల నిర్మాణాలకు రూసా నిధులు రూ.10 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధుల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం. ఈ పనులు 18 నెలల్లో పనులు పూర్తి చేసేలా సాయి పవర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. పునాదులు తీసి పిల్లర్ల పనులు మొదలు పెట్టారు. అయితే.. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వాటా గ్రాంట్ విడుదల చేయడంలో అంతులేని నిర్లక్ష్యం వల్ల బిల్లులు అందక ఈ పనులు చేయలేనని 2021 డిసెంబరులో కాంట్రాక్టరు చేతులెత్తేశారు.

క్యాంపస్ నిర్మాణానికి రూ.75 కోట్లు అవసరం

ఆర్‌యూ ఇంజనీరింగ్ కాలేజీలో ఐదు విభాగాల్లో 1,600 సీట్లు ప్రభుత్వం కేటాయించింది. కళాశాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలంటే 25-30 తరగతి గదులు (క్లాస్ రూంలు), ఎనిమిది ల్యాబ్‌లు, బాలరు, బాలికలకు ప్రత్యేకంగా 1,600 మంది విద్యార్థులకు సరిపడ హాస్టళ్లు, పరిపాలన భవనాలు, లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్. ఇలా పూర్తిస్థాయిలో కళాశాల నిర్మించాలంటే పెరిగిన వ్యయం ప్రకారం దాదాపుగా రూ.75 కోట్లు అవసరం ఉందని ఇంజనీర్లు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అక్కడ రెండు బ్లాక్‌లు మాత్రమే నిర్మాణాలు చేపట్టినా అవి కూడా పునాదుల్లోనే ఆగిపోయాయి. కాంట్రాక్ట్ సంస్థ పనులు చేయలేనంటూ రాతపూర్వకంగా ఇచ్చింది. దీంతో మళ్లీ టెండర్లు వేసి పనులు మొదలు పెట్టాల్సి ఉంటుంది. అది సాకారం కావాలంటే ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్లు మళ్లీ ప్రతిపాదనలు (రీ-ఎస్టిమెంట్స్) తయారు చేసి రూసా ఎస్‌పీడీకి పంపించి ఉన్నత విద్యా శాఖ అమోదం తీసుకోవాల్సి ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకోకపోతే ఇప్పటికే ఖర్చు చేసిన రూ.కోట్లు ప్రజాధనం రూ.కోట్లు మట్టిపాలే అని పలువురు పేర్కొంటున్నారు.

అభ్యంతరం రావడంతో..

రూపాల సంగమేశ్వరుడు ఆలయం పక్కనే ఐదెకరాలు కేటాయించారు. అభ్యంతరం రావడంతో ఆలయానికి దిగువన మరో భూమి కేటాయించారు. కొండను రాక్ కటింగ్ చేసి ఎగుడు దిగుడు లేకుండా చదును చేసి పునాదులు తీసి పిల్లర్లు (కాలమ్స్) వేశారు. అప్పటి వరకు దాదాపుగా రూ.2.50 కోట్లు ఖర్చు చేసినట్లు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. పార్ట్ బిల్లు పేమెంట్ కోసం 2021 అక్టోబరులో రూసా కార్యాలయానికి పంపారు. కాంట్రాక్టర్ సంస్థకు పార్ట్ బిల్లు సుమారు రూ.80 లక్షలు చెల్లించినట్లు తెలిసింది. పనులు చేపడితే బిల్లులు చెల్లింపుకు రాయలసీమ యూనివర్సిటీ అధికారులు గ్యారెంటీ ఇవ్వాలని కాంట్రాక్టరు షరతు పెట్టడం, వర్సిటీ అధికారులు తమ చేతుల్లో లేదని తేల్చిచెప్పారు. దీంతో పనులు చేయలేనంటూ కాంట్రాక్ట్ సంస్థ రాతపూర్వకంగా తెలిపినట్లు అధికారులు అంటున్నారు. అంతేకాదు.. సకాలంలో ఇచ్చిన నిధులు వినియోగించుకోకపోవడం వల్ల రూసా నిధులు వెనక్కివెళ్లాయి. ఆ తరువాత యూనివర్సిటీ అధికారులు కేంద్రానికి లేఖ రాసి నిధులు తెప్పించినా పనులు మాత్రం మొదలు కాలేదు.



తుప్పుపట్టిన పిల్లర్ల ఇనుప కడ్డీలు

ప్రభుత్వానికి నివేదిక పంపుతాం

జగన్నాథగట్టుపై ఆర్‌యూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోయిన మాట నిజమే. గతంలో రూసా నిధులు వెళ్లాయి. ఈ తరువాత కేంద్రానికి లేఖలు రాసి నిధులు మంజూరు చేయించుకున్నాం. రూసా ఎస్‌పీడీ ఖాతాలో నిధులు ఉన్నాయి. పనులు చేయలేనని కాంట్రాక్టరు సంస్థ రాతపూర్వకంగా లేఖ రాసింది. పూర్తి వివరాలను ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. ఐదు ఇంజనీరింగ్ గ్రూపుల్లో 1,600 సీట్లు మంజూరు చేశారు. 24 క్లాస్ రూంలు, ఎనిమిది ల్యాబ్‌లు, బాలురు, బాలికలకు ప్రత్యేకంగా హాస్టళ్లు, పరిపాలన భవనం, లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్. నిర్మించాలి.

- విజయకుమార్ నాయుడు, రిజిస్ట్రార్, రాయలసీమ వర్సిటీ, కర్నూలు:

పంటలకు మద్దతు ధర అందించండి

మార్కెటింగ్ శాఖ అధికారి నారాయణ మూర్తి



కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేసిన పంటలకు కేంద్రం మద్దతు ధరలను నిర్ణయించిందని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు మార్కెటింగ్ శాఖ అధికారి నారాయణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మద్దతు ధరలను అమలుచేయాలని ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ధాన్యం (కామన్) క్వింటానికి రూ.2,389గా మద్దతు ధరగా నిర్ణయించిందన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2,389, జొన్న (హైబ్రిడ్) రూ.3,699, సద్దకు రూ.2,755, రాగు లకు రూ.4,886లు, మొక్కజొన్నకు రూ.2,400లు, వేరుశ నగకు రూ.7,263 పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.7,721, సోయాబీన్ రూ.5,328, పత్తి (మీడియం) రూ.7,710, పత్తి(పొడుగు గింజ) రూ.8,110గా నిర్ణయించామన్నారు. ఈ ధరను అందిం చేందుకు కర్నూలు జిల్లాలోని ఆయా మార్కెట్ కమిటీల సెక్రటరీలకు ఉత్వర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

20 లోపు మరమ్మతులు పూర్తి చేయాలి

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చేతి పంపులు, పైపులైన్ల మరమ్మతులు, బోర్ల డీఫెనింగ్, పవర్ సప్లయ్ తదితర నీటి పథకాల మరమ్మతులు ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ సిరి అధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్‌ఈలు మున్సిపల్ కమిషనర్లు, డీపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి అంశంపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఆమె మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్, ఆదోని ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో కూడా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీరు నింపడం, పైపులైన్ లీకేజీలు, బోర్లు ఇతర మరమ్మతుల పనులను చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదన్నారు. ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, డీపీవో భాస్కర్ పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధంకండి: ఈవో



శ్రీశైలం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల మహా క్షేత్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేయడానికి ఆలయ విభాగా ధిపతులు సిద్ధం కావాలని ఈవో శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 8నుంచి 18వరకు 11 రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొం దించి పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ శుక్రవారం వైదిక కమిటీతోపాటు ఇంజనీరింగ్ అధికారులు, ఏఈవోలు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రంలో రద్దీ పెరుగుతున్నందున గత యేడాదితో పోల్చుకుని మరో 30 శాతం వసతుల కల్పన మెరుగుపర్చాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు నిత్యం జరిగే కైంకర్యాలను ఆలయ సాంప్రదాయం ప్రకారం సమయపాలన పాటిస్తూ శాస్త్రోక్తంగా నిర్వహించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైదిక కమిటీకి సూచించారు. పాదయాత్ర భక్తుల వసతుల కల్పనకు సంబంధిత శాఖల సమన్వయంతో నెలరోజుల ముందుగానే పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర పరిధిలో చలువ పందిళ్లు, శౌచాలయాలు, క్యూలైన్ల మరమ్మతులు, మంచినీటి కుళాయిలు, అల్పాహార పంపిణీ, అన్నప్రసాద భవనాలు, ఉద్యానవనాలు, విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, క్లాక్‌రూంలు, సూచిక బోర్డులు, ప్రధాన కూడళ్లలో సహాయ కేంద్రాలు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేలా పోలీస్‌శాఖ వారితో కలిసి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌కమింగ్ అండ్ అవుట్ గోయింగ్ రూట్‌మ్యాప్ రూపొందించడం, టోయింగ్ వాహనాలు, వైద్య శిబిరాలు, అంబులెన్సుల ఏర్పాట్లు, పాతాళగంగ వద్ద రక్షణ కంచ, దుస్తుల మార్చుకునే గదులు, మెట్టమార్గం మరమ్మతుల వంటి మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా గుత్తేదారులతో నాణ్యమైన పనులు చేయించాలని అన్నారు. ఈఈ నర్సింహారెడ్డి, పీఆర్‌వో శ్రీనివాసరావు, ఎడిటర్ అనీల్‌కుమార్‌తోపాటు ఏఈవోలు, డీఈలు పాల్గొన్నారు.

8 నుంచి ధాన్యం కొనుగోలు

● మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ జయలక్ష్మి

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్‌యార్డులోని మాదవాచారి ప్లాట్‌ఫారాల వద్ద ఈనెల 8వ తేదీ నుంచి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ జయలక్ష్మి అన్నారు. శుక్రవారం మిల్లర్లు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తెచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేందుకు సహకరించాలన్నారు. కొనుగోళ్ల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు నగేష్, శివన్న, అకౌంటెంట్లు కిషన్ రెడ్డి పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న సెక్రటరీ జయలక్ష్మి

పాడి రైతులకు గోకులం షెడ్లు

- ● కేవలం పది శాతం చెల్లిస్తే 90 శాతం సబ్సిడీ
- ● కొనసాగుతున్న రెండో విడత పనులు

6

జగన్ యాదవులకు క్షమాపణ చెప్పాలి

టెండరు నోటీసు

కర్నూలు జిల్లాలోని 2వ APSP బెటాలియన్ లోని శిక్షణా కేంద్రంలో (450) SCTPCS (APSP) శిక్షణార్థులకు మరియు కర్నూలు లోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో (219) SCTPCS (APSP)లకు ఆహారాన్ని అందించడానికి ప్రఖ్యాత మరియు అనుభవజ్ఞులైన క్యాటరింగ్ సర్వీస్ ప్రొవైడర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి.
పని పరిధి: సమర్థ అధికారం ఆమోదించిన తాత్కాలిక మెనూ ప్రకారం శిక్షణార్థులకు పండ్లతో సహా పరిశుభ్రమైన, పోషకమైన ఆహారం మరియు స్నాక్స్ తయారు చేసి సరఫరా చేయడం.
అర్హత: టెండరింగ్ సంస్థకు ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు లేదా ప్రసిద్ధ ప్రైవేటు సంస్థలకు క్యాటరింగ్ లేదా క్యాంటీన్ సేవలను అందించడంలో ముందస్తు అనుభవం ఉండాలి మరియు చెల్లుబాటు అయ్యే FSSAI రిజిస్ట్రేషన్ మరియు ఇతర అవసరమైన లైసెన్స్‌లను కలిగి ఉండాలి.
వివరణాత్మక నిబంధనలు మరియు షరతులతో కూడిన టెండర్ పత్రాలను 08.12.2025న లేదా అంతకు ముందు కార్యాలయ పనివేళల్లో కమాండెంట్, 2వ బెటాలియన్ ఎపిఎస్‌పి, కర్నూలు కార్యాలయం నుండి పొందవచ్చు.
ప్రీ బిడ్ సమావేశం: ఒక సంక్షిప్త సమావేశం నిర్వహించబడుతుంది.
ఆసక్తి గల బిడ్డర్లకు 09.12.2025న కర్నూలులోని 2వ బెటాలియన్ ఎపిఎస్‌పి కమాండెంట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆసక్తి గల పార్టీల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి హాజరుకావచ్చు. ఆసక్తి గల సంస్థ/పార్టీలు తమ సొంత ఖర్చుతో సమావేశానికి హాజరు కావచ్చు. **ముందుగా ఆఫీస్-ఇన్‌ఛార్జ్(వైస్-ప్రిన్సిపాల్)కి మొబైల్ నంబర్: 9885792439 ద్వారా తెలియజేస్తారు.** పూరించిన టెండర్లను సమర్పించడానికి చివరి తేదీని ప్రీ-బిడ్ సమావేశంలో తెలియజేస్తారు.
ఎటువంటి కారణం చూపకుండానే ఏదైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించే హక్కు క్రింద సంతకందారునికి ఉంది.
తేది: 05.12.2025, ప్రదేశం: కర్నూలు

కమాండెంట్
2వ BN APSP, కర్నూలు

పీటీఎం పండుగ



విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న కలెక్టర్, డీఈవో

- ● 3.0 మెగా కార్యక్రమానికి అపూర్వ స్పందన
- ● విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత: కలెక్టర్ సిరి

కర్నూలు/ఎడ్యుకేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి(పీటీఎం) అపూర్వ స్పందన కనిపించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో పండుగ వాతావరణం కనిపించింది. పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు అధికారులు, పూర్వ విద్యార్థులు, గతంలో పని చేసిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకేరాజ్ గత వారం రోజుల నుంచి శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు దాదాపు 2.60 లక్షలు, విద్యార్థులు అన్ని జూనియర్ కళాశాలల్లో 46వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలల్లో ఆటల పోటీలు, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట..

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయం కోసం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0ను ఏర్పాటు చేసిందని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. స్థానిక చెన్నమ్మ కల్లూరు సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ప్రధానోపాధ్యాయులు డీసీ హుశేన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తయారు చేసిన సేంద్రియ వ్యవసాయం, రిచ్ విటమిన్ కార్డెన్, పునరుత్పాదక ఇంధన పార్కు, వాక్యూమ్ క్లీనర్ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులపై గురువుల బాధ్యత ఎంత ఉందో.. తల్లిదండ్రులపై అంతే పాత్ర కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జామినేషన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ నాగమణి, ఎంఈవో వనజ, పాఠశాల చైర్మన్ మహబూబ్ బాషా, ప్రధానోపాధ్యాయులు, డీసీ హుశేన్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 4,18,381 మంది హాజరు

విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్-3.0 కర్నూలు జిల్లాలో దిగ్విజయంగా ముగిసింది. జిల్లాలో 1,445 పాఠశాలల్లో పండుగ వాతావరణంలో ఈ సమావేశాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 1,445 పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో 2,10,755 మంది విద్యార్థులు, 78,457 మంది తల్లులు, 67,355 మంది తండ్రులు, 10,325 మంది ఉపాధ్యాయులు, 17,974 మంది పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు హాజరయ్యారు. వీరితో పాటుగా 2,111 మంది ప్రజా ప్రతినిధులు, 1,751 మంది అధికారులు, 1,529 మంది దాతలు, 2,395 మంది స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు 24,037 మంది, పూర్వ విద్యార్థులు 1,692 మంది కలిపి 4,18,381 మంది ఒకే రోజు సమావేశాలకు హాజరు కావడం రాష్ట్రస్థాయిలోనే సరికొత్త రికార్డు అని డీఈవో శామ్యూల్‌పాల్ తెలిపారు.



పీటీఎంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

సందర్భమేదైనా ఆంధ్రజ్యోతి ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతి లో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
చిన్న ప్రకటన పెద్ద స్పందన
లీగల్ ప్రకటనలు
పదవీ విరమణ
విదేశీ & స్వదేశీ యానం
వేడుక ఏదైనా... ఆంధ్రజ్యోతి ను చేసుకోండి వేదిక
అంత్యక్రియలు & జయంతి, వర్ధంతి
ఆంధ్రజ్యోతి యాడ్స్ ద్వారా తెలియజేయండి.
ప్రకటనల కొరకు సంప్రదించండి. 99854 02121
ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి. 99854 11364

13న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

ఆదోని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు ఆదోనిలోని కోర్టు ఆవరణలో ఈనెల 13న చేపట్టే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు రెండవ అదనపు జిల్లా న్యాయాధికారి వీజే సుధ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి తెలిపారు. శుక్రవారం జాతీయ లోక్‌అదాలత్ విజయవంతంపై పోలీసులతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి కృషి చేయాల్సిందిగా, అలాగే కేసులను రాజీ చేయడానికి కొన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాజీ ద్వారా ఎక్కువ కేసులను పరిష్కరించాలని కోరారు. అనంతరం న్యాయవాదులతో సమావేశం నిర్వహించి, వారు కక్షిదారులతో మాట్లాడి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో న్యాయాధికారులు యజ్ఞనారాయణ, అర్చన, సుభాష్, శ్రీవల్లి పాల్గొన్నారు.

స్పెషల్ సబ్ జైలు సందర్శన

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేసాద్రి సబ్‌జైలును సందర్శించారు. అక్కడ ఖైదీల వసతులను సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి యజ్ఞ నారాయణ, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహమ్మద్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వలసలు నివారించాలి

మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్

ఆలూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వలసలను నివారించాలని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ కోరారు. శుక్రవారం ఆలూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే కర్నూలు జిల్లా అభివృద్ధి చెందలేదని, అందువల్లే నిరుద్యోగులు ఉద్యగ అవకా శాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పరిశ్రమలు లేక, సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో పంటలు పండక రైతులు, వ్యవసాయ కూలీలు బతుకుదెరువు కోసం వలస వెళ్తున్నారన్నారు. నూతన విద్యా విధానంలో మనువాదాన్ని మూఢనమ్మకాలను, హంతకులను గొప్పవారీగా, దేశ ద్రోహులను దేశ భక్తులుగా, అబద్ధాలను నిజమని చూపిస్తూ పాఠ్యాంశాలలో చేరుస్తున్నారన్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల విధానాలతో అభివృద్ధి పేరిట కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా సాగు భూములను కేటాయిస్తూ రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు సబ్సిడీలు, రుణాలు మాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నలకు మాత్రం ఉచిత ఎరువులు, విత్తనాలు, రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్‌లను పూర్తి చేస్తే రైతులు, వ్యవసాయ కూలీలు వలసలబాటలు ఆగిపోతాయన్నారు. విద్యార్థులకు చదువుకునేందుకు, యువతకు పరిశ్రమలు వస్తే ఉపాధి కలుగుతుందన్నారు. ఆదోనిని జిల్లాగా చేస్తే అభివృద్ధితో పాటు పాలన సౌలభ్యం ఉంటుందన్నారు. పరిసర మండలాలైన ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నారాయణస్వామి, హనుమంతు, షాకీర్, మైనా, కృష్ణ పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలి

● ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్

ఆలూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యారంగ పరిరక్షణ కు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ప్రతినిధుల సభ జరిగింది. అంతకముందు ఎస్ఎఫ్ఐ జెండాను సాయి ఉదయ్ ఆవిష్కరించారు. అసువులుబాసిన వీర నాయకులు భగత్‌సింగ్, సీతారామ్ ఏచూరి, మాజీ మండల కార్యదర్శి గోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ యువత, విద్యార్థులకు ఉచిత విద్య, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నాణ్యమైన మద్యం అందిస్తున్నామని చెబుతున్న నాయకులు నాణ్యమైన విద్య, ఉపాధి కల్పిస్తామని భరోసా ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పంపాపతి, మల్లేష్, గోపాల్, రామాంజినేయులు, ఎస్‌కే గిరి, చంద్ర, పరమేష్, నారాయణస్వామి, హనుమంతు, శ్రీనివాసులు, మైన, గోవర్ధన్, లక్ష్మీనారాయణ, ఉమేష్ పాల్గొన్నారు.

15 నుంచి ఆక్వా అథారిటీ సవరణ చట్టం అమలు

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (సవరణ) చట్టం-2025 (యాక్ట్30 ఆఫ్ 2025)లోని అన్ని నిబంధనలు ఈ నెల15 నుంచి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ నోటిఫికేషన్ జారీ చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా) చట్టం-2020లో కూటమి ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది. ఆక్వా రైతుల రిజిస్ట్రేషన్, లైసెన్సుల జారీ, ఆక్వా సాగు పద్ధతులు, ఆక్వా యూనిట్లకు ఆడిట్ నిబంధనల్లో మార్పులు, మత్స్య శాస్త్రాన్ని పశువైద్య విశ్వవిద్యాలయ నియంత్రణ నుంచి మత్స్యవర్సిటీ నియంత్రణలోకి తెచ్చేలా అంశాల్లో సవరణలు చేసినట్టు సమాచారం.

అర్జీలు గడువులోపు పరిష్కరించండి: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులకు సంబంధించి మ్యుటేషన్ అర్జీలు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ సిరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి హౌసింగ్, రెవెన్యూ సేవలు, ఐవీఆర్ఎస్, దేవాదాయ - వక్ఫ్ ఆస్తులు, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్‌డీటీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి ఉదయం 10 గంటలలోపు ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యుటేషన్‌కు సంబంధించి 22ఏ నియమ నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నోటీసులు రైతులకు ఇవ్వకపోవడం, డబ్బు అడిగారనే విషయంపై వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లపై వచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి వాస్తవమైతే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ-పీటీఎస్ పోర్టల్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జేసీ నూరుల్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

స్థూల విలువపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో స్థూల విలువ, రైతులకు నికరాదాయం పెరిగేలా వ్యవసాయశాఖ కసరత్తు చేపట్టింది. ఈ నెల 3న నల్లజర్లలో రైతన్నా మీకోసం' వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు ప్రకటించిన పంచ సూత్రాల అమలుకు అధికారులు కార్యాచరణ చేపట్టారు. గేట్స్ ఫౌండేషన్ తోడ్పాటుతో ఆతెన ఇన్ఫోనోమిక్స్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాంకేతిక సహకారంతో స్థూల విలువ, నికరాదాయం అనే అంశంపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. దీనిపై శుక్రవారం మంగళగిరిలోని వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ మనజీర్ జిలానీ ఇన్ఫోనోమిక్స్ ప్రాజెక్ట్ సిబ్బందితో సమావేశమయ్యారు. పంట ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, పంటకు విలువ జోడించడం, రైతుకు నికరాదాయం లభించేలా చర్యలు తీసుకోవడం, స్థూల విలువ లెక్కించడంపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ తెలిపారు.

స్వచ్ఛతలో మోడల్

● క్రమశిక్షణకు పెట్టింది పేరు ● పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత
● కలెక్టరు నుంచి అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్


పచ్చని వృక్షాల మధ్య రుద్రవరం ఆదర్శ పాఠశాల

రుద్రవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతలో మోడల్ స్కూల్ ఆదర్శంగా నిలిచింది. క్రమశిక్షణకు పెట్టింది పేరు ఈ పాఠశాల. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలో స్వచ్ఛత అవార్డుకు ఎంపికైన ఏకైక పాఠశాల రుద్రవరం మోడల్ స్కూల్. ఇక్కడ 6 నుంచి 12వ తరగతి వరకు 603 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2024లో హర్షిత, శశిధర్, హారిక, ఐశ్వర్య అనే విద్యార్థులు నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. 2025లో సంధ్యారాణి, సాయితేజ, నాయక్ అనే విద్యార్థులు ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. అక్టోబరు 6న కలెక్టరు రాజకుమారి, డీఈవో జనార్దన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు స్వచ్ఛత అవార్డును అందుకున్నారు.





కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా స్వచ్ఛత అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు

ప్రతి రోజూ విద్యార్థులకు..

ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కొనసాగింది. ప్రతిరోజూ విద్యార్థులకు హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. తరగతి గదులు శుభ్రత, పాఠశాల ఆవరణలో చెత్త తొలగింపు, చేపట్టారు. పచ్చదనం కోసం 200 మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిషేధంను అమలు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛతపై ప్రతిరోజూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

విద్యతో పాటు వ్యవసాయంపై..

ఆదర్శపాఠశాల విద్యార్థులు వ్యవసాయంపై పరిజ్ఞానం పెంచుకునేందుకు క్షేత్రస్థాయిలో విద్యార్థులను తీసుకెళ్లి సందర్శన చేయిస్తున్నాం. వరి నాట్లు ఎలా వేయాలి, వరి పైరుకు ఏ మందులు వాడాలి, పెట్టుబడి వంటి వాటిపై, పెట్లాలి, పండ్ల తోటలు పెంపకం ఎలా చేయాలన్న దాని పై అవగాహన కల్పిస్తున్నాం. ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంలో ఇలా చేస్తున్నాం.


పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి అవార్డే లక్ష్యం..

వచ్చే ఏడాది రాష్ట్ర స్థాయి స్వచ్ఛత అవార్డు సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకోవాలనే లక్ష్యంగా పనిచేస్తాం. 2025లో జిల్లాస్థాయి అవార్డుకు ఎంపికై అవార్డు అందుకోవడం బాధ్యత పెంచింది. జిల్లాస్థాయిలో కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది.

● నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల, రుద్రవరం




ఆదర్శ పాఠశాలలో డ్రస్ కోడ్‌తో ఉన్న విద్యార్థులతో ఇలా..

యాదవులకు జగన్ క్షమాపణ చెప్పాలి

● డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్
● విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మ దహనం

కర్నూలు అర్బన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఐపీఎస్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్ యాదవులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయం ఎదుట ఉన్న విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఖార్సైన అధికారి అయిన గోపినాథ్ జెట్టిని పట్టుకొని వాడు.. వీడు అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిం చారు. జగన్ వ్యాఖ్యలపై టీడీపీ బీసీ కురవ, యాదవ సామాజికవర్గాల నాయకులు మం డిపడ్డారు. ఆయన క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు ప్రభాకర్, వెంకట సుజాత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న నాయకులు

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా వైసీపీ అధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. శుక్రవారం నరసింహారెడ్డి నగర్ 46వ వార్డులో చేపట్టిన ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో మన విద్యార్థుల కంటే తక్కువ ర్యాంక్ వచ్చిన వాళ్లకి డాక్టర్ సీట్లు వస్తున్నాయని, వాళ్ల కంటే మంచిర్యాంక్ మన రాష్ట్ర విద్యార్థులకు వచ్చినా డాక్టర్ సీటు రాకపోవడం కూటమి ప్రభుత్వమే కారణం అన్నారు. వైద్యవిద్యార్థుల కోసమే వైసీపీ కోటి సంతకాలు సేకరిస్తూ ప్రజలని చైతన్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వాసు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పరశురామ్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాశపోగు యేసు పాల్గొన్నారు

రాష్ట్రపతిని కలిసిన ఎంపీ బైరెడ్డి శబరి


రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్మును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఎంపీ బైరెడ్డి శబరి ఆమె భర్త డాక్టర్ శివచరణ్‌తో పాటు మర్యాదపూర్వంగా కలిశారు. ఎంపీ మాట్లాడుతూ దేశసేవలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న భారత రాష్ట్రపతి సాదాసీదాగా, వ్యక్తిత్వం, వినయంతో కూడిన ఆమె ఆప్యాయత పలకరింపు ఎంతో ప్రేరణ ఇచ్చాయని అన్నారు.

నేల తల్లిని కాపాడుకుందాం


జేడీ వరలక్ష్మి


మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జేడీ

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నేల తల్లిని కాపాడుకుందాం వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా ఇఫ్కో సంస్థ వారు శుక్రవారం నిర్వహించిన నానో ఎరువుల అవగాహన సదస్సుకు కర్నూలు జేడీఏ వరలక్ష్మి, సహాయ సంచాలకులు శాలురెడ్డి, ఇఫ్కో ఎస్ఎంఎం బీఎల్ రాజు, కల్లూరు ఏవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ భూమిని కాపా డుకోవడం మనందరి బాధ్యత అని, దానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. నానో ఎరువుల వాడకం పెంచుకోవడం ద్వారా భూమిని కాపాడుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా కాలుష్యం బారి నుంచి రక్షించుకోవచ్చన్నారు. ఇఫ్కో ఎస్ఎంఎం రాజు మాట్లాడుతూ నానో ఎరువుల వాడకం, వాటి విధానం, పనితీరు, ఇఫ్కో సంస్థ రైతులకు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సంకటహరణ బీమా యోజన గురించి వివరించారు. కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు జిల్లా డీలర్లు, సొసైటీ సిబ్బంది, ఇఫ్కో జిల్లా మేనేజర్లు మహేష్, మధు పాల్గొన్నారు.

పాడి రైతులకు గోకులం షెడ్లు

● కేవలం పది శాతం చెల్లిస్తే 90 శాతం సబ్సిడీ
● కొనసాగుతున్న రెండో విడత పనులు



కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు సురక్షిత వసతి కల్పించేందుకు గోకులం షెడ్ల పథకాన్ని అమలు చేస్తోంది. మూగ జీవాలు ఎండకు ఎండకుండా, వానకు తడవకుండా ఉండేందుకు పెంపకందార్లకు వారం కింద గోకులం షెడ్ల పథకాన్ని ప్రారంభించింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన పథకమే ఇది. ఇందులో భాగంగా జిల్లాలో 1400 గోకులం షెడ్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (ఉపాధి హామీ పథకం) ద్వారా 1400 గోకులం షెడ్లను కేటాయించింది. నంద్యాల జిల్లాలో 585 గోకులం షెడ్లను కేటాయించింది. వీటి కోసం పెంపకందార్లు కేవలం 10 శాతం ఖర్చు భరిస్తే చాలు..

పశువుల పెంపకం కోసం ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణ పథకాన్ని చేపట్టింది. దీనికయ్యే ఖర్చులో పాడి రైతులు పది శాతం భరిస్తే చాలు.. మిగిలిన 90 శాతం మొత్తాన్ని నీటి యాజమాన్య సంస్థ భరిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి హేమంత్ కుమార్ తెలిపారు. మొదటి విడతలో కర్నూలు జిల్లాలో 1400 గోకులం షెడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని లక్ష్యం కాగా 1686 గోకులం షెడ్లకు రూ.26.97 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం అందులో 228 పనులు పూర్తయ్యాయి. రెండో విడతగా మరో 368 షెడ్ల నిర్మాణ పనులు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. అదే విధంగా నంద్యాల జిల్లాలో 578 గోకులం షెడ్లు మంజూరు కాగా, అందులో 141 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 281 పనులు పురోగతిలో ఉన్నట్లు నంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గోవిందు నాయక్ తెలిపారు.

పాడి రైతులంతా వినియోగించుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పశు సంవర్ధక శాఖ ద్వారా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయి. రైతులకు సరైన అవగాహన లేక వాటిని వినియోగించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతో పాటు వివిధ ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచేందు కోసం పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా పాడి పశువులకు నిలువ నీడ దొరుకుతుంది. రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

● హేమంత్ కుమార్, జేడీ, పశుసంవర్ధక శాఖ

గోకులం షెడ్ల పథకం వివరాలు

పశువుల రకం	యూనిట్లు సైజు	యూనిట్ వ్యయం	ప్రభుత్వ సబ్సిడీ	రైతు వాటా
పాడి పశువులు	రెండు	1.15 లక్షలు	90 శాతం	10 శాతం
పాడి పశువులు	నాలుగు	1.85 లక్షలు	90 శాతం	10 శాతం
పాడి పశువులు	ఆరు	2.30 లక్షలు	90 శాతం	10 శాతం
గొర్రెలు-మేకలు	20/50	1.30 / 2.30 లక్షలు	70 శాతం	30 శాతం
కోళ్లు	100/200	87వేలు	70 శాతం	30 శాతం

రేపు ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికి జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్) ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెబ్‌సైట్‌లోని పాఠశాలల లాగిన్‌లో అందుబాటులో ఉంచామన్నారు. వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడు చేసుకునే విధానం డీఈవో కార్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. హెచ్‌ంలు పాఠశాలల యూడైజ్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అయి విద్యార్థుల హాల్ టికెట్లను డౌన్‌లోడు చేసుకుని విద్యార్థులకు పంపించాలని డీఈవో తెలిపారు.

విత్తన దుకాణాల్లో విస్తృత తనిఖీలు

- రూ.22లక్షల విలువ చేసే విత్తనాలు సీజ్

ఎమ్మిగనూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో వ్యవసాయాధికారులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా విత్తనాలను నిలువ ఉంచి విక్రయిస్తున్న రెండు దుకాణాల్లో రూ.22లక్షలు విలువ చేసే విత్తనాలను సీజ్ చేసినట్లు ఏడీఏ మహ్మద్ ఖాద్రీ, ఏవో శివశంకర్ తెలిపారు.



గంజల్ల రోడ్డు గోదాములో తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

పట్టణం లోని గంజల్ల రోడ్డులో ఉన్న క్రాంతి ఆగ్రో ట్రేడర్స్ ట్యాంకు బండ్ రోడ్డులో ఉన్న శివకిరణ్ ట్రేడర్స్ దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతి లేకుండా అనధికారికంగా పెన్నా సీడ్, కోర్ సీడ్(మొక్కజొన్న) వరి(టీ స్టెయిన్స్) విత్తనాలను దుకాణాల్లోను, గోదాముల్లో నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. దీంతో ఆయా దుకాణాలపై 6ఏ కేసు నమోదు చేసి, చర్యలు నిమిత్తం జేసీకి, కోర్టుకు సమర్పించామన్నారు. ఈ తనిఖీల్లో ఏఈవోలు నరసింహులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఓర్వకల్లు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రేమ వివాహాన్ని తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని గుమితంతండా గ్రామ సమీపంలో చోటుచేసుకున్నట్లు ఎస్‌ఐ సునీల్ కుమార్ తెలిపారు. వివరాలు.. తెలంగాణ జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా ఎరవలి మండలం వేముల గ్రామానికి చెందిన జయకుమార్(25) అదే గ్రామానికి చెందిన స్వర్ణ అనే అమ్మాయిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఓర్వకల్లు మండలంలోని సోలార్ ప్రాజెక్టులో కూలీ పని చేస్తున్నాడు. శకునాల గ్రామంలో నివాసం ఉంటున్నాడు. జయకుమార్ తల్లిదండ్రులు వీరి ప్రేమ వివాహాన్ని అంగీకరించలేదు. జీవితంపై విరక్తి చెందిన అతడు శుక్రవారం గుమితతండా గ్రామ సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వివాహిత మృతి

కోసిగి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వివాహిత మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని దుద్ది గ్రామంలో చోటుచేసు కున్నట్లు ఎస్‌ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన చింతమాను నాగమ్మ అలియాస్ బుజ్జమ్మ(19)ను చింతమాను నరసింహులుకు ఇచ్చి పెళ్లి చేశారు. అతడు గ్రామంలో ఆరెకరాల భూమిని కౌలు తీసుకొని సాగు చేస్తున్నాడు. శుక్రవారం భార్యాభర్తలు పొలంలో పంటలకు మందు పిచికారి చేసేందుకు వెళ్లారు. ఆ సమయంలో బుజ్జమ్మ నీరు తెచ్చేందుకు బావి దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయింది.




బుజ్జమ్మ (ఫైల్)

ఎంతకీ ఆమె రాకపోవడంతో భర్త నరసింహులు బావి వద్దకు వెళ్లి గాలించాడు. ఆచూకీ తెలియకపోవడంతో చుట్టుపక్కల వారితో కలిసి మరోసారి బావిలో గాలించి బుజ్జమ్మ మృతదేహాన్ని వెలికి తీశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్‌ఐ రమేష్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి మాలదాసరి తిక్కమ్మ తమ కూతురి హత్య చేశారనీ అనుమానం వ్యక్తం చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తల్లికి అన్నమిచ్చి వస్తూ అనంత లోకాలకు..

- బైక్‌ను ఢీకొన్న లారీ
- వ్యక్తి దుర్మరణం

ఆదోని రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లికి అన్నం ఇచ్చేందుకు వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కొడుకు అనంతలోకాలకు చేరాడు. ఈ ఘటన ఆస్పరి-ఆదోని బైపాస్‌లోని మిల్టన్ స్కూలు వద్ద చోటుచేసుకున్నట్లు తాలుకా ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపారు. వివరాలు.. ఆస్పరి మండలం తురువగల్లు గ్రామానికి చెందిన బజారమ్మ అనారోగ్యం చెందడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు.



వెంకటేష్ (ఫైల్)

శుక్రవారం తన తల్లికి భోజనం అందించేందుకు క్యారియర్‌ను తీసుకొని కొడుకు వెంకటేశ్(25) ఆస్పత్రికి బైక్‌పై వెళ్లాడు. సాయంత్రం తిరిగి గ్రామానికి బయలుదేరగా ఆస్పరి - ఆదోని బైపాస్‌లోని మిల్టన్ స్కూలు వద్ద కలకత్తా నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. అతడు అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య పవిత్ర, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా ఎస్‌ఐ తెలిపారు.

కర్నూలు-బళ్లారి రోడ్డును హైవే చేయాలి

- ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌ను కలిసిన ఎంపీ బస్తిపాటి




ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌తో మాట్లాడుతున్న ఎంపీ

కర్నూలు అర్బన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు-బళ్లారి రోడ్డును హైవే చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) చైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను కలిశారు. ఈమేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానించే రహదారి వాణిజ్యం, పర్యాటకం, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. హైవే ఏర్పాటుపై చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

మైనర్.. జాగ్రత్త

పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే నేరం..



- నిబంధనలు ఉల్లంఘించి మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తారు.
- కొందరు మైనర్లు వాహనాలతో విన్యాసాలు చేయడంతో పాటు నంబరు ప్లేటు, సైలెన్సర్లు తొలగిస్తున్నారు. ఇది నేరం. వారిపై చర్యలు తీసుకుంటున్నారు.
- మైనర్లు బండి నడుపుతూ పట్టుబడితే నంద్యాలలో రూ.5,250 జరిమానా విధిస్తున్నారు.
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడికి మూడు ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. 25 ఏళ్ల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుంది.



మైనర్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సీఐ

ఎస్పీ ఆధ్వర్యంలో..

నంద్యాలలో ప్రత్యేకంగా ఎస్పీ సునీల్ షెరాన్ ఆధ్వర్యంలో సీఐ మల్లికార్జున గుప్తా ప్రతి ఆదివారం మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మైనర్లు పట్టుబడితే.. వారి తల్లిదండ్రులను పిలిపించి రూ.5,300 జరిమానా విధించి పంపిస్తున్నారు. తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చి ఇది మళ్లీ పునరావృతం అయితే బైక్‌ను సీజ్ చేస్తున్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్



పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి ఇప్పటికే చాలా వరకు కట్టడి చేశాం. తల్లిదండ్రులు కూడా మారాలి. రోడ్డు భద్రతా ప్రమా ణాలు పాటించాలి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- మల్లికార్జున గుప్తా, ట్రాఫిక్ సీఐ, నంద్యాల

- పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే నేరం
- పెరుగుతున్న ప్రమాద ఘటనలు
- ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 1000కి పైగా మైనర్ డ్రైవింగ్ కేసులు
- ఒక్కొక్కరికి రూ.5వేలు జరిమానా
- కఠిన చర్యలు తీసుకుంటాం: సీఐ మల్లికార్జున గుప్తా

నంద్యాల టౌన్ డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఇటీవల పిల్లలు ద్విచక్రవాహనాలను తీసుకొని రోడ్ల మీదికి వస్తున్నారు. తల్లిదండ్రులే తమ పిల్లలకు డ్రైవింగ్ నేర్పుతున్నారు. డ్రైవింగ్ నేర్పుకోవడం మంచిదే. అయితే వారు నేరుగా రోడ్డు మీదికి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు నిబంధనలు తెలికపోవడం వల్ల, డ్రైవింగ్ సరిగా రాకపోవడం వల్ల ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు. ఇటీవల పోలీసుల తనిఖీల్లో ఎక్కువగా మైనర్లే పట్టుపడుతున్నారు.

జిల్లాలో కళాశాలలు, పాఠశాలలకు ఎక్కువ మంది విద్యార్థులు ద్విచక్రవాహనాలపై వస్తున్నారు. 18 ఏళ్లలోపు వారు బండి నడపడం నిబంధనలకు విరుద్ధం. తల్లిదండ్రులు తమ పిల్లలు వాహనాలు నడుపుతున్నారని సంబరపడిపోతున్నారుగాని ప్రమాదాల గురించి పట్టించుకోవడం లేదు. పోలీసుల తనిఖీల్లో డ్రైవింగ్ చేస్తూ చాలా మంది మైనర్లు పట్టుబడుతున్నారు. నంద్యాల జిల్లాలో స్టేషన్ల పరిధిలో పోలీసులు ఇప్పటికే సుమారుగా 1000కి పైగా కేసులు నమోదు చేశారు. వాహనాలను సీజ్ చేశారు. మైనర్ల తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఇటువంటి ఘటనల్లో కేసులు నమోదైతే పిల్లల భవిష్యత్తుకు ఇబ్బంది అవుతుందని పోలీసులు సూచిస్తున్నారు.

నంద్యాలలలో కొన్ని సంఘటనలు....

- గత మూడు నెలల కిందట తెలుగు పేటకు చెందిన ఇద్దరు మైనర్లు పాఠశాలకు వెళ్లి వచ్చి సాయంత్రం తండ్రి బైక్ తీసుకుని పెద్దకొట్టాలలో తమ స్నేహితులు ఉన్నారని వెళుతూ.. సుగాలి మెట్ట వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఒకరు ప్రాణాలు కోల్పోయ్యారు. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో ఎదురు వాహనంలో వస్తున్న మహిళా కూడా చనిపోయింది.
- ఎనిమిది నెలల కిందట సాయిబాబా నగర్ నుంచి అయ్యలూరు వెళ్తుండగా ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తి అదుపు తప్పి కింద పడిపోయారు. మైనర్లు వాహనం నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో వారికి తీవ్ర గాయ్యాలయ్యాయి.
- రైతు నగరం వద్ద మూడు నెలల కింద మైనర్లు వాహనం నడుపుతూ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

హంద్రీని పరిరక్షించాలి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జిల్లా మేధావుల ఫోరం ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని లక్ష్మీపురం గ్రామం నుంచి జొహరాపురం వరకు సుమారు 10 కి.మీ. మేర హంద్రీనది 60 నుంచి 70 శాతం ఆక్రమణలకు గురైందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు హంద్రీనది పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు కోరారు. శుక్రవారం హంద్రీనది దినోత్సవం సందర్భంగా, జిల్లా మేధావుల కన్సార్టియం సంస్థ ఆధ్వర్యంలో, నగరంలోని మద్దూరునగర్‌లోగల పింగళి సూరన తెలుగుతోట సమావేశ హాలులో 'హంద్రీనది పరిరక్షణ-సమస్యలు, సవాళ్లు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గాడిచర్ల ఫౌండేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేసీ కల్కూర, మానవశక్తి పరిశోధన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత ఆచార్యుడు మన్సూర్ రెహమాన్‌ల నేతృత్వంలో కొనసాగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు (సంజీవయ్య సాగర్) నిర్మాణం 1987లో పూర్తయిన తర్వాత ఈ ఆక్రమణల ప్రక్రియ జోరందుకుందని ఆరోపించారు. నది సరిహద్దులు మాయమవుతున్నాయని, వ్యర్థాలతో నది భూములను పూడ్చి వేయడం బహిరంగంగా జరుగుతోందని విమర్శించారు. హంద్రీనది పరిసర సుమారు 50 గ్రామాల్లో అక్రమ మైనింగ్ ఒక సాధారణ విషయంగా మారిందని, ఇసుక అక్రమ తవ్వకాలతో నదిని అస్థిపంజరంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ సంస్థల ప్రతినిధులు జేఎస్ఆర్‌కే శర్మ, డాక్టర్ అక్తర్ బాను, శశిధర్, బి. ఇమ్మానియేల్, శ్రీహర్ష తదితరులు పాల్గొని ప్రసంగించారు.

హోంగార్డుల సంక్షేమమే లక్ష్యం: ఎస్పీ



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కర్నూలు క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హోంగార్డుల సంక్షేమమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం 63వ హోంగార్డు రైజింగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. అనంతరం హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ హోంగార్డులకు, కుటుంబాలకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు చేయించామన్నారు. అమీలియో హాస్పిటల్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్యభద్రత స్కీం కింద వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డా. స్రవంతి, అమీలియో హాస్పిటల్ వైద్యులు, హోంగార్డు ఆర్ఐ పోతలరాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూలును ఓపెన్ స్కూల్ సొసైటీ శుక్రవారం ప్రకటించింది. మార్చి 16 నుంచి 28 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టెన్త్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 2 నుంచి 13 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయని వివరించింది. ఇంటర్ ప్రాక్టికల్స్ ఏప్రిల్ 11 నుంచి 18 వరకు జరుగుతాయని పేర్కొంది.

స్థానిక సంస్థలకు రూ.281 కోట్లు

రాష్ట్రంలోని నాన్ మిలియన్ పట్టణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.281 కోట్లు మంజూరుచేస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2024-25 సంవత్సరానికి గాను అన్‌టైడ్ బేసిక్ గ్రాంట్, టైడ్ గ్రాంట్ రెండో విడత చెల్లింపుల కోసం త్రైమాసిక నియంత్రణలను సడలిస్తూ 2025-26 సంవత్సర బడ్జెట్ అంచనాల నుంచి ఈ నిధులను విడుదల చేస్తూ ఆదేశాలిచ్చారు.

టోల్ గేట్ వద్ద ఉద్రిక్తత

- రాయల్టీని నగదు రూపంలో చెల్లించాలన్న 'టోల్' నిర్వాహకులు
- ఫోన్‌పే చేస్తామన్న లారీ యజమానులు
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



టోల్‌గేట్ నిర్వాహకులు, లారీ యజమానులతో మాట్లాడుతున్న సీఐ

పాణ్యం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన సొమ్మును నగదు రూపంలో చెల్లించాలని టోల్‌గేట్ నిర్వాహకుల హుకుం జారీ చేయ డంతో తమ్మరాజుపల్లె మైనింగ్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. తమ్మరాజుపల్లె మైనింగ్ ద్వారా ప్రతిరోజూ లారీల ద్వారా కంకరను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. ఇటీవల మైనింగ్ శాఖ రాయల్టీని వాహనాలు ఎగవేస్తున్నాయన్న కారణంగా టోల్‌గేట్‌లు ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా ఫోన్‌పే ద్వారా రాయల్టీ చెల్లించి వాహనాలు లోడును తీసుకువెళ్తున్నాయి.

శుక్రవారం టోల్‌గేట్ నిర్వాహకులు నగదు ద్వారానే రాయల్టీ చెల్లిం చాలని చెప్పడంతో వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులకు, టోల్‌గేట్ నిర్వాహకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాయల్టీని ఎలాగైనా చెల్లించవచ్చని ప్రభుత్వ నిబంధనలను టోల్‌గేట్ నిర్వాహకులు పక్కన పెట్టారు. ప్రతి రోజూ దాదాపు 200 నుంచి 250 ట్రిప్పులు రవాణా జరుగుతుంది. కంకరకు టన్నుకు రూ.175లు, గ్రావెల్‌కు టన్నుకు రూ.90 చెల్లిస్తున్నట్లు టిప్పర్ యజమానులు తెలిపారు. విషయం తెలిసిన పాణ్యం సీఐ, ఎస్ఐలు కిరణ్‌కుమార్ రెడ్డి, నరేంద్రకుమార్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. నగదు 50 శాతం, ఫోన్‌పే 50 శాతం చెల్లించాలని వారు నిర్ణయించారు. సమస్య సద్దుమణిగింది. మైనింగ్ అధికారులను వివరణ కోరడానికి 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

ఫీజులు కట్టినా పరీక్షలు రాయించలేదు

- ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీ ఎదుట విద్యార్థుల నిరసన



విద్యార్థి సంఘం నాయకులతో వాదనకు దిగిన ప్రిన్సిపాల్

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తాము ఫీజులు కట్టినా హాల్ టికెట్లు ఇవ్వకుండా పరీక్షలు రాయించలేదంటూ నర్సింగ్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కర్నూలులోని ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీ ఎదుట విద్యార్థులు నిరసనకు దిగారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు, బీసీ సంఘం నాయకులు సాయికుమార్, గిరీష్ నిరసనకు మద్దతు తెలిపారు. విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని భాస్కర్ నాయుడు ప్రశ్నించారు. కాలేజీ ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. విద్యార్థి సంఘం నాయకులు నర్సింగ్ కాలేజీకి చేరుకుని యాజమాన్యంతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. మీడియా ప్రతినిధులపై కూడా యాజమాన్యం దురుసుగా ప్రవర్తించారు. వీడియోలు తీయవద్దంటూ బయటకు వెళ్లాలంటూ సిబ్బంది దౌర్జన్యం చేశారు. మీడియాకు మద్దతుగా విద్యార్థి సంఘం నాయకులకు, కాలేజీ సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగింది. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ జూలైలో జరగాల్సిన పరీక్షలకు ఎగ్జామ్‌కు ఫీజు కట్టించుకున్న కాలేజీ యాజమాన్యం తీరా పరీక్ష సమయానికి హాల్‌టికెట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. పరీక్ష రాయలేకపోవడంతో విద్యార్థులు చదివిని చదువు వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు కట్టించుకుని తీరా పరీక్షలు రాయించకపోవడం ఇదెక్కడి న్యాయమంటూ విద్యార్థులు ప్రశ్నించారు. కాగా ఈ విషయమై కాలేజీ యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి

- రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులు



రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులు



మృతి చెందిన వెంకటలక్ష్మి

గూడూరు (కోడుమూరు రూరల్), డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని గూడూరు మండలం పెంచికల పాడు సమీపంలోని విశ్వభారతి మెడికల్ జనరల్ హాస్పిటల్ వద్ద కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలివీ.. కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి(22)కి సి.బెళగల్ మండలంలోని కె.సింగవరం గ్రామానికి చెందిన రాజు అనే యువకుడితో ఏడాది క్రితం వివాహమయింది. ఇటీవల మొదటి కాన్పు కోసం పుట్టింటికి తీసుకువచ్చారు. ఈక్రమంలో తల్లిదండ్రులు గురువారం కాన్పుకోసం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు సిజేరియన్ చేసి వెంకటలక్ష్మికి ప్రసవం చేశారు. అయితే రాత్రి పరిస్థితి విషమించి కోమాలోకి వెళ్లింది. చికిత్స చేసినా ఫలితం లేక మృతి చెందింది. దీంతో శుక్రవారం ఉదయం పుట్టింటి, మెట్టినింటి తరపు బంధువులు, కుటుంబసభ్యులు వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వెంకటలక్ష్మీ మృతి చెందిందని ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యులు స్పందించకపోవడంతో కర్నూలు-బళ్లారి రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. పోలీసు అధికారులు చేరుకుని వారిని శాంతింపజేసి. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని తరలించారు.

విజయవాడకు ఇంటర్ సిటీ రైలు నడపాలి

- కేంద్ర మంత్రికి సీపీఎం వినతి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్ సిటీ రైలు నడపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రైల్వే బోర్డు చైర్మన్ సతీష్‌కుమార్‌ను రైల్వే భవన్‌లో సీపీఎం ఎంపీ సచ్చిదానందరం, కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్‌లు కలిసి వినతి పత్రం అందజేశారన్నారు. రద్దు చేసిన మచిలీపట్నం రైలును పునరుద్ధరించాలన్నారు. కాచిగూడ నుంచి గుంటూరు వరకు వెళ్లే రైలును విజయవాడ వరకు పొడిగించి సమయాన్ని మార్చాలని, కర్నూలు నుంచి ముంబాయి, సూరత్, కాకినాడ, విశాఖపట్టణం నగరాలకు నేరుగా రైళ్లను నడపాలని కోరారన్నారు. సీపీఎం బృందం కోరిన విధంగా పరిశీలించాలని చైర్మన్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.



సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలు

25,487 S.S.C-GD కానిస్టేబుల్ ఉద్యోగాలు. అర్హత: 10th పాస్, వయస్సు: 18-28, ఆన్‌లైన్ ప్రారంభమైనది. వ్రాత పరీక్ష : తెలుగు/ ఇంగ్లీష్ ఉంటుంది. **స్టార్ కోచింగ్ సెంటర్** నంద్యాల, సెల్: **87908 44959** (Since:1999) AJL- 258314

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: **7382114647.** AJA- 257593

CHANGE OF NAME

I **CHAKALI THRIVIKRAMA RAO** (Old Name) S/O CHAKALI BALAVENKATESWARLU, H No : 2-25, PR Puram, Nandyal Mandal & District, A.P. have Changed my name as **BRAHMANAPALLE THRIVIKRAMA RAO** (New Name) S/o BRAHMANAPALLE BALA VENKATESWARLU AJL-258357

CHANGE OF NAME

I **CHAKALI MADHU MANOHAR BABU** (Old Name) S/O. CHAKALI BALAVENKATESWARLU,H No: 2-25, PR Puram, Nandyal Mandal & District, A.P. have Changed my name as **BRAHMANAPALLE MADHU MANOHAR BABU** (New Name) S/O BRAHMANAPALLE BALA VENKATESWARLU AJL-258357

CHANGE OF NAME

I,**D.shirisha** w/o D.janardhan(old name) H.no 1-1953-2 gandhinagar yemmiganur kurnool dist A.p .,I have changed my Name known As **D. Sirisha** w/o D.janardhan (new name) AJL-247789

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ B/W 4 లైన్ల ప్రకటన రూ.240 మాత్రమే. అదనపు లైను రూ.45 ప్రకటనలపై 5% GST వర్తించును కలర్ క్లాసిఫైడ్ 25 % అదనం **99854 11369**

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

బడుల్లో పండుగ

● కర్నూలు, కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్



నగరంలోని ప్రకాశ్ నగర్ పాఠశాలలో మాట్లాడుతున్న సోమిశెట్టి

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీటీఎం 3.0 పండువలా సాగింది. ఉర్దూ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేష్ అధ్యక్షతన నర్వహించారు. సముదా యన్ సౌఖ్యాలయ అబియాన్ జిల్లా కన్వీనర్ బి.జయకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేవీఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆర్ఐవో లాలెప్ప అధ్యక్షతన నిర్వహించారు. పూర్వ విద్యార్థి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కొట్టె చెన్నయ్య పాల్గొన్నారు. బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, విశ్రాంత అధ్యాపకుడు బీవీ మాధవరావు, మోటివేషనల్ స్కిల్స్ ట్రైనర్ రత్న పాల్గొన్నారు.

కట్టమంచి స్మారక పాఠశాలలో..

ఎస్‌ఏపీ క్యాంపు కట్టమంచి రామలింగారెడ్డి స్మారక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సెట్కూరు సీఈవో వేణుగోపాల్, డైరెక్టర్ మనోజ్, అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఏపీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా మాట్లడుతూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని సూచించారు. పాఠశాల చైర్మన్ డి.కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్ పాల్గొన్నారు.

పీటీఎంతో విప్లవాత్మక మార్పు: కుడా చైర్మన్ సోమిశెట్టి

కర్నూలు అర్బన్: మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌తో విద్యార్థుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రకాష్‌నగర్ టంగుటూరి ప్రకాశం పంతులు స్మారక నగర పాలక ఉన్నత పాఠశాలలో పీటీఎం3.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధికి రూ.10వేలు విరాళంగా అంజేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చి దిద్దాలన్న లక్ష్యంతోనే విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆరు నెలలకోసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదరికం కారణంగా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో చదివే ప్రతి పిల్లవాడికి రూ.13 వేలు తల్లుల బ్యాంక్ ఖాతాలో టీడీపీ ప్రభుత్వం జమచేసిందన్నారు.



ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు

ఓర్వకల్లు: తల్లిదండ్రుల కలల సాకారమే విద్యార్థుల విజయానికి బలమని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం హుసేనాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పీటీఎం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు అలవాటు చేస్తే విజయం సాదిస్తారన్నారు. మోడల్ స్కూల్‌లో టీడీపీ నాయకుడు గోవిందరెడ్డి, బ్రాహ్మణపల్లెలో కన్వీనర్ నాగిరెడ్డి, పాలకొలను గ్రామంలో సర్పంచ్ చదువుల సుజాతమ్మ పాల్గొన్నారు.

● మండలంలోని సోమయాజులపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లిల్లిపుష్పరాణి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పశుసంవర్ధక శాఖ జేడీ హేమంత్ కుమార్ హాజరయ్యారు. పిల్లల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల కృషి కూడా ముఖ్యమన్నారు. అనంతరం పదోతరగతి విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు, కిరణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

● శకునాల జడ్పీహెచ్ పాఠశాలలో హెచ్‌ఎం కమతం సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. హిప్నాటిస్ట్ శిరిగిరెడ్డి జయారెడ్డి, భుట్ భోన్ దాత కమతం వీరారెడ్డి, సచివాలయ కార్యదర్శి గోపినాథ్, సీపీడీవో అన్నపూర్ణ, విశ్రాంత బ్యాంకు మేనేజర్ రామలక్ష్మయ్య పాల్గొన్నారు. శిరిగిడ్డి జయారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేశారు.



శకునాల జడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న హిప్నాటిస్ట్ శిరిగిరెడ్డి



కట్టమంచి స్మారక పురపాలక పాఠశాలలో మాట్లాడుతున్న సెట్కూరు సీఈవో

కల్లూరు: విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదివి రాణించాలని హౌసింగ్ పీడీ చిరంజీవి అన్నారు. మండలంలోని కొంగనపాడులో మోగా పీటీఎంకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎంఈవో, హౌసింగ్ ఏఈ, నాయకుడు టి.వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం కోసమే పీటీఎం నిర్వహిస్తున్నట్లు విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్‌పర్సన్ కె.పార్వతమ్మ అన్నారు. కల్లూరు అర్బన్ 41వ వార్డు మండల, జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మోగా పీటీఎంకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హెచ్‌ఎం సోమలింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సి.బెళగల్: అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏఎస్పీ హుసేన్‌పీరా పాల్గొన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్ ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాల న్నారు. ప్రిన్సిపాల్ చింతలయ్య, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, హెచ్‌ఎంలు హకీమ్, రమా, నాగలక్ష్మి, ఎంపీపీ బొంతల మునెప్ప, ఎంఈవోలు, ఆదాంబాషా, జ్యోతి, పాల్గొన్నారు. ఇనగండ్ల డీఎన్‌టీ పాఠశాలలోడాక్టర్ శ్రీరాములు, విద్యార్థులకు దుస్తులు, క్రీడా సామగ్రి, అందజేశారు.

గూడూరు(కోడుమూరు రూరల్): కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని టీడీపీ కన్వీనర్ సురేష్ అన్నారు. చనుగొండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పీటీఎంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ సునీతమ్మ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, చైర్మన్ వెంకటరమణ పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: మండలంలోని వెంకటగిరి ఉన్నత పాఠశాలకు టీడీపీ నాయకుడు వెంకటగిరి రాజురూ.10వేలు విరాళం ఇచ్చారు. హెచ్‌ఎం బాలెందరరావు, నాయకుడు పెద్ద గిడ్డయ్య పాల్గొన్నారు.



కల్లూరు: మాట్లాడుతున్న పార్వతమ్మ



గూడూరు: చనుగొండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో..



కల్లూరు : విద్యార్థులతో హౌసింగ్ పీడీ చిరంజీవి



సి.బెళగల్: గురుకులంలో టగ్ ఆఫ్‌వార్ ఆడుతున్న ఏఎస్పీ



కోడుమూరు రూరల్ : విరాళం ఇస్తున్న వెంకటగిరి రాజు

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



మాట్లాడుతున్న మహేంద్ర నాయుడు

కర్నూలు అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేలేదన్నారు. నిరుద్యోగులను మోసం చేసే రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్, హనోక్, రాజేశ్వరీ, మహేంద్ర, అంజి పాల్గొన్నారు.

హంద్రీ నదిని కాపాడాలి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కర్నూలు అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆక్రమణల నుంచి హంద్రీ నదిని కాపాడి, పూర్వవైభవం తీసుకురావాలని మానవ శక్తి పరిశోధన కేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మన్సూర్ రెహమాన్ పెర్కొన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం, హంద్రీ నది దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. భవిష్యత్ అవసరాల కోసం నదిని కాపాడేందుకు సైనికుల్లాగా పనిచేయాలన్నారు. డీన్ అక్తర్‌బాను మాట్లాడుతూ హంద్రీ నదిని పూర్వం హైంద్రావతి నదిగా పిలిచే వారని చరిత్ర పుస్తకాల్లో ఉందన్నారు. డీన్ మహమ్మద్ వాహిజ్, వై. రాజశేఖర్, ఫామీదా బేగం, దలవాయి శ్రీనివాసులు, నాగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు కళ్లను కాపాడుకోవాలి : డీఆర్వో



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న సుబ్బారెడ్డి

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులు తమ కళ్లను కాపాడుకోవాలని డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ సూచించారు. శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీ సుబ్బారెడ్డి, జర్నలిస్టు మీసాల రామస్వామి ఆధ్వర్యంలో పాత్రికేయులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులు పేదరికంతోనే విధులు నిర్వర్తిస్తునానరని, తాను వారి పక్షాన నిలబడతానన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలు అభినందనీయం

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవా కార్యక్రమాలు అభినదనీయమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మౌర్యఇన్ కాంప్లెక్స్‌లో ఉన్న బ్యాంకు ఆవరణలో ఏర్పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా 1,200 బ్రాంచ్‌లలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమ న్నారు. సిబ్బంది కుమార్, సతీష్, మహ్మద్ గౌస్ ఉన్నారు.

తృతీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు
4వ సం॥లోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా మా "అంబిక డిజిప్రెస్ కలర్ ల్యాబ్ & బేబిగ్లో"ను ఆదరించిన ఫోటో & వీడియో గ్రాఫర్స్, డిజైనర్స్ మరియు కస్టమర్లకు, శ్రేయోబిలాషులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇవే సహాయసహకారాలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నాము.
AMBIKA Baby Glow Studio
యాజమాన్యం
అంబిక డిజిప్రెస్ కలర్ ల్యాబ్
అంబిక బేబిగ్లో
Add: Near Mourya Inn, Bhagya Nagar, Kurnool.
Cell: 94407 66182, 89770 66182



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

కూడలి కుదింపు వేగవంతం

● నగర పాలక కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రి ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగవంతం చేసినట్లు నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం పనులను పరిశీలించారు. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని వీలైనంత వేగంగా పనులు చేస్తామన్నారు. రూ.28 లక్షలతో చేస్తున్నామని, మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. రాజవిహార్ వైపు 15 అడుగులు, సి.క్యాంపు వెళ్ళే వైపు 9 అడుగులు తొలగిస్తున్నామని కమిషనర్ అన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీఈఈ పవన్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా.నాగశివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

రేపు ఐక్య క్రిస్మస్ వేడుకలు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కోల్స్ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఎం కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేష్ తెలిపారు. శుక్రవారం నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని బిషప్స్ హౌస్‌లో మాట్లాడుతూ కర్నూలు సిటీ పాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, సీఎస్ఐ నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు వాక్య సందేశం ఇస్తారన్నారు. క్రీస్తు జన్మించి 2024 సంవత్సరాలు పూర్తి అవడం, నగర పౌరుల సమైక్యతను, మత సామరస్యాన్ని నిరూపించుకునే వేదిక బిషప్ అన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి సన్మానం



ప్రశాంతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కోడుమూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని లద్దగిరి గ్రామానికి చెందిన పరిగెల ప్రశాంతి ఎంఏ ఎకనామిక్స్ పూర్తిచేసి ఇటీవలే ఆర్‌యూ తరఫున బంగారు పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా లద్దగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎంలో ప్రశాంతి ఉపాధ్యాయులు సన్మానించారు. ప్రశాంతి మాట్లాడుతూ ఉపాధ్యాయునుఉ సన్మానించి, క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు సాకారమవుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు రాజేశ్వరి, విజయుడు, శివుడు, అస్లాం బాషా పాల్గొన్నారు.

పార్కులను ఆహ్లాదంగా మార్చాలి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నగరంలోని పార్కులను అభివృద్ధి చేసి, పట్టణ పౌర సంక్షేమ సంఘం సభ్యుడు పుల్లారెడ్డి కోరారు. శుక్రవారం పెద్దమార్కెట్, కొండారెడ్డిబురుజు, చల్లా కాంపౌండ్ పార్కులను పరిశీలించారు. పాతనగరంలో పార్కులు తక్కువ అని, ఉన్న వాటిలో రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన కట్టడాలు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం కొన్ని పార్కుల నిర్వాహణను అధికారులు గాలికి వదిలేయడంతో కుక్కలు, పందికొక్కులు నిలయంగా మారాయిని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమార్కెట్ వద్ద పార్కును నాలుగేళ్ల క్రితం రూ.1.17కోట్లతో శంకుస్థాపన చేసినా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. ఎల్లారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఎం.నాగరాజు, ఏ.వెంకటేశ్వర్లు, లక్ష్మణ గౌడు, జి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టాంటన్ సేవలు చిరస్మరణీయం



స్టాంటన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కోల్స్ చర్చి ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో క్రైస్తవ ప్రార్థన ఆలయాలు, విద్యా సంస్థలు, బోర్డింగ్ హాస్టళ్లు ఏర్పాటు చేసిన రెవ. డబ్ల్యూ.ఎ.స్టాంటన్ చిరస్మరణీయుడని కోల్స్ బాప్టిస్టు చర్చి అధ్యక్షుడు సోలోమోన్ అన్నారు. శుక్రవారం 158వ జయంతి సందర్భంగా కోల్స్ కళాశాల ఆవరణలోని స్టాంటన్ విగ్రహానికి నివాళి అర్పించారు. జిల్లాలో విద్యావ్యాప్తికి స్టాంటన్ కృషి ప్రశంసనీయమన్నారు. ప్రార్థన మందిరాలు నిర్మించి, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు బాటలు వేశారని కొనియాడారు. చర్చి కార్యదర్శి అనిల్‌నాథ్, కోశాధికారి చార్లెస్, సభ్యులు, కోల్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. విజయకుమార్, రమేష్ పాయ్, ప్రిన్సిపాల్ నెహెమ్యా, హెచ్‌ఎం రెవ. ఎస్‌జె. జీవన్ రావు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

కల్లూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగేషాచలరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ శారద అధ్యక్షతన ఉదయం 10.45 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని సూచించారు.

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖలో ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించనున్న సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాక్రిష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం కేకే భవన్‌లో మాట్లాడుతూ మహాసభల్లో ఉద్యోగ, కార్మిక సమస్యలపై ఐదురోజుల పాటు చర్చిస్తామన్నారు. రాబోయే మూడేళ్ల పోరాటంపై కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జనవరి 4న లక్షలాది మందితో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్.నరసింహులు, టి.రాముడు, కోశాధికారి సీహెచ్.సాయి బాబ పాల్గొన్నారు.

పాతబస్తీ హరికిషన్ సుజిత్ సింగ్ భవన్‌లో పాతబస్తీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ దేశాయ్, నగర కార్యదర్శి విజయరామాంజనేయులు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్ పోస్టర్లను విడుదల చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజి బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఆందోళన చేశారు. తెలంగాణలో ఇచ్చిన విధంగా పే స్కేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్‌వోలకు పదోన్నతి కల్పించాలన్నారు. రాజ్‌కుమార్, కె.మల్లయ్య, భీమన్న, శాంతిరాజు, రంగన్న, మహేష్, పాల్గొన్నారు

సైబర్ ఉచ్చులో పడొద్దు

సి.బెళగల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, అపరిచితుల ఫోన్స్ కాల్స్‌ను నమ్మవద్దని ఎస్ఐ వేణుగోపాల్‌రాజు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితులు ఫోన్‌చేస్తే, వెంటనే తమకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప, శ్రీనివాసులు, శ్రీరాములు, బాస్కర్, టీడీపీ నాయకులు భీమన్న, ఈరన్న గౌడ్, ధనుంజయుడు ఉన్నారు.

రాష్ట్రంలో నాణ్యమైన విద్య



త్రీడీ ప్రింటింగ్ గ్రీన్ ఎనర్జీ నమూనాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

కర్నూలు రూరల్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): టీడీపీ వచ్చాక రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమై విద్య అందిస్తున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. దిన్నెదేవరపాడు శివారులోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం పీటీఎం కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. కోడుమూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, బడిలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. విద్యార్థులు తయారు చేసిన త్రీడీ ప్రింటింగ్, సర్వింగ్ రోబో, గ్రీన్ ఎనర్జీ, స్ట్రీట్ లైట్, రోబో రెస్టారెంట్ నమూనాలను ఎమ్మెల్యే పరిశీలించారు. గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ డా.శ్రీదేవి, ప్రిన్సిపాల్ నిర్మల, పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. శుక్రవారం పసుపుల గ్రామంలోని స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి, సంబంధిత అధికారులకు నేరుగా ఫోన్ చేసి పరిష్కరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

కల్లూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మాదవీనగర్ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కల్లూరు అర్బన్ 16 వార్డుల అభివృద్ధికి నగరపాలక సంస్థ నుంచి నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రాధాన్య క్రమంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీరు, వివిధ సమస్యలను ప్రజలు వినతులు ఇచ్చారు. డైరెక్టర్ నాగముని పాల్గొన్నారు.

మెడికవర్‌లో కిడ్నీ మార్పిడి విజయవంతం



రమేష్, అతని తల్లితో మెడికవర్ వైద్యులు

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ కింద మూడో కిడ్నీ మార్పిడీని విజయవంతంగా పూర్తిచేసినట్లు యూరాలజిస్టు డా.అబ్దుల్ సమద్, నెఫ్రాలజిస్టు డా.సిద్దార్థ్ తెలిపారు. శుక్రవారం వివరాలను తెలియజేశారు. కౌతాళం మండలం తోవి గ్రామానికి చెందిన రోగి రమేష్(18) రెండు కిడ్నీలు చెపోవడంతో, తల్లి గోవిందమ్మ కిడ్నీ ఇవ్వడానికి ముందుకురావడంతో గత నెల 23వ తేదీన శస్త్ర చికిత్స చేసి, 30వ తేదీన డిశ్చార్జ్ చేశారు. శుక్రవారం రోగి కోలుకోవడంతో ఆసుపత్రిలో సమావేశం ఏర్పాటు చేశారు. క్లస్టర్ హెడ్ వై.మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా కిడ్నీ మార్పిడీ విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

క్రీడాకారులకు సహకరిస్తా

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు తాను సకరిస్తానని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం మౌర్యఇన్‌లోని తన ఛాంబర్‌లో టీజీవీ, టీజీబీ తైక్వాండో అకాడమీ నిర్వహించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 20, 21న పోటీలు ఉంటాయని నిర్వాహకుడు కెవెంకటేశ్ తెలిపారు. టి.అజయ్, నాగరాజు, కే.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



టీజీ వెంకటేశ్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

ట్రాఫిక్ నియంత్రణకు దీర్ఘకాలిక ప్రణాళిక

● నగర పాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలో ట్రాఫిక్ రద్దీ నియత్రణకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. లక్ష్మీపురం బస్టాప్ నుంచి కోడుమూరు రోడ్డు పెద్దపాడు వరకు 200 అడుగుల వెడల్పుతో 7.2 కి.మీ.లు, అలాగే పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి ఎన్‌హెచ్-44 మునగాలపాడు వరకు 9.9 కిలోమీటర్ల మేర ఓఆర్ఆర్ అనుసంధానం చేయనున్నట్లు వివరించారు. భవిష్యత్ రవాణా అవసరాలకు ఈ మార్గం అనువుగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఇన్‌చార్జి సీపీ వెంకటరమణ, ఎంఈ మనోహర్‌రెడ్డి, టీపీవో అంజాద్‌బాషా, డీఈఈ గిరిరాజు, ఏఈ జనార్ధన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

వెల్దుర్తి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాల ద్వారా విద్యుత్ సమస్యలకు సత్వర న్యాయం జరుగుతుందని అదాలత్ చైర్‌పర్సన్, రిటైర్డు న్యాయాధికారి శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి సబ్‌స్టేషన్ కార్యాలయంలో కర్నూలు, కర్నూలు రూరల్, వెల్దుర్తి, క్రిష్ణగిరి, ఓర్వకల్లు, కల్లూరు మండలాల విద్యుత్తు వినియోగదారులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అదాలత్ సభ్యులు శ్రీనివాసబాబు, విజయలక్ష్మీ, మధుకుమార్, ఎస్ఏఓ చిన్నరాఘవులు, డీఈ శేషాద్రీ, ఏడీ సుబ్బన్న, ఇంచార్జీ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

ఆదోని టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలకు తాగునీటిని అందించే బసాపురం చెరువుకట్టకు ఏర్పడ్డ పగుళ్లకు జరుగుతున్న తాత్కాలిక మరమ్మతు పనులలో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం సీనియర్ నాయకుడు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ణ, కార్యవర్గ సభ్యుడు గోపాల్ అన్నారు. మునిసిపల్ ఇంజనీర్లు వెంకటచలపతి, రాజశేఖర్‌లతో మరమ్మతుకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లింగన్న, వెంకటేశులు, నాగరాజు, కృష్ణమూర్తి, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

మిర్చి సాగులో మెలకువలు పాటించాలి

హాలహర్వి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పండు మిర్చి సాగులో బ్యాడికి రకం పంటకు తెగులు వ్యాపించకుండా అధిక దిగుబడి సాధించాలంటే మెలకువలు పాటించాలని ఉద్యానవనశాఖ అధికారి ఇంద్ర అన్నారు. శుక్రవారం ఆమె బాపురం, చింతకుంట, గూళ్యం గ్రామాల్లో సాగుచేసిన మిరప పంటలను పరిశీలించారు. విలేజ్ అగ్రికల్చర్ అధికారులు మనోజ్ఞ, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పత్తికొండ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): న్యాయమైన అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కృష్ణ, రంగన్న, సీఐటీయూ నాయకులు రవిచంద్రలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు.

ఆటపాటలతో విద్య నేర్పిస్తాం

వెల్దుర్తి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఆటపాటలతో విద్య నేర్పిస్తామని సీడీపీవో లూక్ అన్నారు. మండలంలో కొసనపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 'బాల్యం ఆరంభం, సంరక్షణ, విద్యా దినోత్సవం' కార్యక్రమం నిర్వహించారు. ఆటపాటలు, గుడ్లు, పాలు, పోషకాహారాలతో చిన్నారులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, అంగన్వాడీ సుమలత పాల్గొన్నారు.

విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు

- పీటీఎంలో వక్తలు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు


పత్తికొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు


ఆస్పరి: మాట్లాడుతున్న టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి


వెల్దుర్తిలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్


ఆదోనిలోమాట్లాడుతున్న కురువ కార్పొరేషన్ చైర్మన్

పత్తికొండ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని, విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్ అని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలో ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో దేశ ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాభివృద్ధి కోసం నూతన విద్యా విధానాన్ని తీసుకొస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు అనేక విద్యా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు సాంబశివారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి,తిరుపాల్, రామానాయుడు, చక్రాళ్ల ఎంపీటీసీ రాజు, ఎద్దులదొడ్డి శ్రీనివాసగౌడ్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం కృషి

ఆస్పరి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్య కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. శుక్రవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని స్థానిక ప్రిన్సిపాల్ షారోన్‌స్మైలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేష్, సీఐ గంగాధర్, ఎంపీడీఓ గీతావాణి, సొసైటీ చైర్మన్ రత్నమ్మ, మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి..

ఆదోని అగ్రికల్చర్ : ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కురువ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. శుక్రవారం ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ బడులలో మెగా పేటీఎం 3.0 వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించింది.. నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎస్ఎంసీ చైర్మన్ ఉరుకుంద బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా కల్లుబావి పురపాలక ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల హెచ్‌ఎం గిరిబాబు అధ్యక్షతన ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ ముఖ్య అతిథిగా మండిగిరి జిల్లా పరిషత్ పాఠశాలకు ఫుడ్ కమిషన్ రాష్ట్ర మాజీ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ హాజరై విద్యార్థులు చేసిన ప్రయోగాలను వీక్షించారు. దొడ్డనకేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి అధ్యక్షతన ముఖ్యఅతిథులుగా కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పెద్ద హరివాణం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డీఎస్పీ మర్రిపాటి హేమలత ఎస్సై రమేష్ బాబు, ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలకు ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల హెచ్‌ఎం రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి హాజరయ్యారు.

హొళగుంద : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాలలో కూటమి ప్రభుత్వం పాఠశాలలో "మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లోజరిగింది. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు యోగ విన్యాసాలు, సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

మద్దికెర: మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. తహసీల్దార్ గూండాల్ నాయక్, మండల విద్యాధికారి రంగస్వామి, ఎం.అగ్రహారం సర్పంచ్ బురుజుల విజయుడు, పెరవలి రంగనాథ స్వామి దేవాయల చైర్మన్ పారా రవికుమార్, ధనుంజయుడు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్ నాగరాజు దేవేంద్రప్ప, పవన్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్: పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయడంతో పాఠశాలలు అభివృద్ధి చెందాయని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, డీఎస్పీ హేమలత, ఎంపిడిఓ నాగరాజు స్వామిలు తెలిపారు. పెద్దహరివాణంలో డిఎస్పీ, ఆరేకల్‌లో రామకృష్ణ, దొడ్డనగేరిలో దేవేంద్రప్ప, అండర్‌పేట హైస్కూలులో ఎంపిడిఓ పాల్గొన్నారు. హాలహర్వి: విద్యలో రాణించాలంటే పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని జెడ్పీటీసీ లింగప్ప అన్నారు. శుక్రవారం గూళ్యంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, విద్యాకమిటీ చైర్మన్ ఎల్లప్ప, టీడీపీ నాయకులు డిపి గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్ : అన్నారు. శుక్రవారం అమరావతినగర్‌లోని హైస్కూల్లో జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ పాల్గొని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి, సిబ్బంది శివజ్యోతి, విజయభాస్కర్, ప్రసన్న, మెహబూబ్ సుబాని, పాల్గొన్నారు.

దేవనకొండ: విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వాల్మీకి చైర్మన్ బొజ్జమ్మ, ఎంఈవో నిర్మలదేవి, డిప్యూటీ ఎంపీడీవో గోపాల్ మెగా పెరెంట్స్, టీచర్స్ 3.0 కార్యక్రమంలో సూచించారు. జెడ్పీ పాఠశాలలో టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, జనసేన నాయకులు ఉచ్చీరప్ప, పాల్గొన్నారు.

వెల్దుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్(పీటీఎం) మీటింగ్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య మంచి బంధం ఏర్పరిచేందుకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడు, తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మ, ప్రధానోపాధ్యాయులు చంద్రావతి, విద్యాకమిటీ చైర్మన్ రాజేశ్, బీసీ హస్టల్ వార్డెన్ గిరిజాదేవి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుగ్గలి:
విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాన్ని బంగారు భవిష్యత్తు చేయాలంటే తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి అన్నారు. తహసీల్దార్ రవి, ఎంఈవో రమావేంకటేశ్‌గౌడు, మాజీ జడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మీ, విద్యాకమిటి చైర్మన్ మిద్దె రవికుమార్, ప్రధానోపాధ్యాయులు అగస్టీన్, ప్రభాకర్, చందూనాయక్, తిరుపాల్ నాయుడు, సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిని జిల్లా చేయాల్సిందే

- 20వ రోజు దీక్షలో ఆటో యూనియన్ నాయకులు
- ఆలూరు నియోజకవర్గం ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు సంఘీభావం
- ఆదోని మండలంలోనే మా గ్రామాలను కొనసాగించాలి

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమప్రాంత ఐదు నియోజకవర్గాలను కలిపి ఆదోని జిల్లా చేయాల్సిందేనని, లేకపోతే ప్రజలంతా ఇక ఉద్యమానికి రోడ్డు ఎక్కాల్సి వస్తుందని జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు లలిత, రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, టీ వీరేష్, కుంకనూరు వీరేష్ అన్నారు. ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో కోట్ల కూడలిలో తలపెట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఆటో యూనియన్ నాయకులు లాలప్ప, రాము, ఈరన్న, ముక్తార్, ఫరూక్, వీరేష్, పీటర్ కూర్చున్నారు. దీక్షలకు ఆలూరు నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీలు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలతో కలిసి ఆదోని జిల్లా చేయాలని ఆందోళన చేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని సూచించారు. ఆలూరు, ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ప్రజలు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఇకనుండి దీక్షలకు స్వస్తి చెప్పి, రోడ్డు పైకి వచ్చే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. కేశం వెంకటరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నారాయణ, దొరబాబు, షఫిఉల్లా, రాఘవేంద్రరెడ్డి మద్దతుకు సంఘీభావం తెలిపారు.

కర్ణాటక దాటి పెద్దహరివాణం..

ఆదోని రూరల్ : పెద్దహరివాణం వెళ్లాలంటే మధ్యలో కర్ణాటక రాష్ట్రం ఇటిక్యాల గ్రామం మీదుగా పెద్దహరివాణం వెళ్లాలని, అలాంటి కర్ణాటకకు కూతవేటు దూరంలో ఉన్న పెద్దహరివాణంకు మేము వెళ్లమని గణేకల్లు, హనవాళ్, కడితోట, జి.హొసళ్లి గ్రామప్రజలు కుండబద్దలుకొట్టి చెప్పారు. . నాయకులు గోనేహాళ్ గోపాల్ రెడ్డి, గణేకల్ విరుపాక్షి, హనవాళ్ బాష, గురునాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ, అధికారులు గుడ్డిగా నాయకుల సిఫార్సుల పైస్థాయి అధికారులకు పంపించి 16 గ్రామాల ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు


ఆదోని జిల్లా కోసం దీక్షలో ఆటో యూనియన్ నాయకులు


గణేకల్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

పవన్ కళ్యాణ్‌కు పోస్టుల కార్డుల వినతి: డణాపురం గ్రామాన్ని ఆదోని మండలంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, గ్రామస్థులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పోస్టు కార్డులను పోస్టు చేశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ఏర్పాటు చేసి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, తదనంతరం ఈ నిర్ణయం తీసుకోవాలన్నారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

మద్దికెర, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం శనివారం ఆదోని పట్టణంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం తిమ్మారెడ్డి బస్టాండు వద్ద విద్యుత్ ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని, ఇందులో విద్యుత్ సమస్య పరిష్కరించుకోవాలని విద్యుత్ ఏఈ మహ్మద్ రఫీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలో ప్రజలకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ విద్యుత్ అదాలత్‌లో ఆదోని, ఆలూరు, పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ప్రత్యే విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నారనీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదోని, విద్యుత్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బి.లత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉదయం జరుగుతుందన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడా గడ్డం రామాంజులు, వెంకటరమణ, పాండురంగారెడ్డి, చిట్టిబాబు, వేణు పాల్గొన్నారు.

శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

పత్తికొండ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో సీపీఐ ఆవిర్భవించి వంద రోజులు పూర్తి కావొస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరిగే సీపీఐ శత జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు కారుమంచి, రామాంజనేయులు, నాయకులు తిమ్మయ్య, వీరన్న, సుంకన్న, నబి, నాగేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి


తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి

తుగ్గలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాతనలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పేదల పాలిట పెన్నిది స్వర్గీయ ఎన్టీఆర్ నూతన విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ విగ్రహావిష్కరణకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో పాటు రాష్ట్ర నాయకులు, మంత్రులు హాజరవుతున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

మద్దికెర, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేలంపాడు వెంకటేశ్వర్లు, మండల వైసీపీ ఉపాధ్యక్షులు కృష్ణాయాదవ్, కోరారు. శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారి రవితో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారనీ అన్నారు. ఏవో రవి మాట్లాడుతూ ఉల్లి పంట నష్టాన్ని రైతుల ఖాతాలో జమ చేస్తుందన్నారు. తెగుళ్లపై రైతులకు సూచనలు ఇస్తున్నామన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

తుగ్గలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) దివ్యాంగులు ఎవరిపైన ఆధారపడకుండా వారి సొంత ప్రతిభతో అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసద్, స్రీగ్రేడ్ డైరెక్టర్ తిప్పన్న, పత్తికొండ ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో హరిప్రసాద్, సేగ్రేడ్ సంస్థ డైరెక్టర్ సీసీ తిప్పన్న అన్నారు. శుక్రవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు దివ్యాంగులకు 7 వరాలు ఇచ్చిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సేగ్రేడ్ కోఆర్డినేటర్ రామాంజనేయులు, లక్ష్మానాయక్, ప్రసన్న రాణి, టెక్నీషియన్ రవి నాయక్ పాల్గొన్నారు.

పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా విజయకుమార్

మద్దికెర, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా విజయకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడి పని చేస్తున్న శివకుమార్‌కు సచివాలయ డీఎల్‌పీవోగా పదోన్నతి రావడంతో ఆయన వెళ్లిపోయారు. ఆయన స్థానంలో ఎం.అగ్రహారం గ్రామ కార్యదర్శి విజయకుమార్‌ను మద్దికెర గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించడంతో బాధ్యతలు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శిగా నియమించడంతో సర్పంచ్ బండారు సుహాసిని, జడ్పీటీసీ సభ్యులు మురళిధర్ రెడ్డి, పంచాయతీ సలహాదారు బండారు అంజనేయులు అభినందించారు.

అంతర్జాతీయ బ్యాంకర్స్ దినోత్సవం

ఆదోని టౌన్ , డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కరూర్ వైశ్య బ్యాంకులో శుక్రవారం ఆవోపా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ(వామ్) సంయుక్తంగా అంతర్జాతీయ బ్యాంకర్స్ దినోత్సవముతో పాటు జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని నిర్వహించారు. బ్యాంకు సీనియర్ అధికారి రాధాకృష్ణను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో వంకదారు శ్రీనాథ్ గుప్తా ఆవోపా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్ గుప్తా, రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు ఈరన్న శెట్టి సభ్యులు వెంకటేష్ బాబు, రాజేష్, శ్రీనివాసులు, బ్యాంక్ సిబ్బంది హరినాథ్ రెడ్డి, వైష్ణవి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

ఆదోని రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మెనూ ప్రకారమే చిన్నారులకు భోజనం వడ్డించాలని ఎంపిడిఓ నాగరాజు స్వామి సూచించారు. శుక్రవారం ఆదోని మండలం ఇస్వీ అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చిన్నారుల అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, మెనూ ప్రకారమే రోజు భోజనం వడ్డించాలని, అంగన్‌వాడి పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉండకుండా చూ సుకోవాలని సూచించారు.



ఎమ్మిగనూరు

● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

నేల పరిరక్షణలో భాగస్వాములు కావాలి



కార్యాలయం ఎదుట ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

ఎమ్మిగనూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నేల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భూసార పరీక్షా కేంద్రం సహాయ సంచాలకులు అశోక వర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ నేల పరిరక్షణ దినోత్సవాన్ని మంత్రాలయం రోడ్డులో ఉన్న భూసార పరీక్షా కేంద్రంలో నిర్వహించారు. ఏడీఏ మాట్లాడతూ నేల మానవ, జీవ కోటి మనుగడకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎంతగానో తోడ్పడుతుందన్నారు. కార్యాలయం అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఓలు కిరణ్ కుమార్, లావణ్య, ఇందుమతి, నవీన, ఏఈఓలు ఉష, ప్రభావతి, శ్రీహరి ప్రసాద్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు థామస్, రాజు

మంత్రాలయం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మత్తు పదార్థాలనుంచి విద్యార్థులు, యువతను కాపాడాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శులు రాజు, థామస్ డిమాండ్ చేశారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పిన కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చిన్న, విజయ్, రఘు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు సత్వరమే అందజేయాలి



సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో బాలకృష్ణారెడ్డి

గోనెగండ్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సచివాలయ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి సత్వరమే అందజేయాలని ఆదోని డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలోని సచివాలయంను తనిఖీ చేశారు. ఈవోఆర్డీ అనంతశయన, సచివాల ఉద్యోగులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి బ్రదరూ..

కౌతాళం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ద్విచక్రవాహన దారులకు నిత్యం హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి అని ప్రచారం చేస్తున్నా వాహనదారుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదు. అయితే శుక్రవారం మండల కేంద్రమైన కౌతాళంలో ఓ శునకము తలను ఓ ప్లాస్టిక్ డబ్బాలో దూర్చి అవస్థలు పడుతూ రోడ్ల వెంబడి తిరుగుతూ అవస్థలు పడుతూ కెమెరాకు చిక్కింది. తనలా మనుషులు కూడా తలకు హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల బారి నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చన్న రీతిలో ప్రజలకు దర్శనమిచ్చింది.

అభివృద్ధి పనుల పరిశీలన

కౌతాళం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో జరుగుతున్న, చేపట్టబోవు పనులను శుక్రవారం కర్నూలు జిల్లా డిప్యూటీ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాసులు, రవికుమారులు పరిశీలించారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ వాణితో కలిసి పనులు పరిశీలించారు. వీరి వెంట ఆలయ సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

మద్దతు ధర ఇవ్వాలి



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్

నందవరం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడు డిమాండ్ చేశారు. శుక్రవారం నందవరంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ముందస్తుగా వర్షాలు రావడంతో రైతులు వివిధ పంటలలు సాగు చేశారని అయితే అధికంగా పత్తి పంటను వేసుకుని తీవ్రంగా నష్ట పోయారన్నారు. ఉచిత పంటల బీమాను అమలు చేయాలనే డిమాండ్ల మీదా జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 10న నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఇందుకు సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ వస్తున్నట్లు తెలిపారు. హనుమంతు, శాంతప్ప, గిడ్డయ్య, హరాసేన్ పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు కోసం రిలే నిరాహార దీక్షలు



మాట్లాడుతున్న ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ కన్వీనర్ శేఖర్ నాయుడు

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆదోని జిల్లా ఏర్పాటుకై 10వ తేది నుంచి ఎమ్మిగనూరు పట్టణంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ కన్వీనర్ శేఖర్ నాయుడు తెలిపారు. 10వ తేది నుంచి చేపట్టబోయే రిలే నిరాహార దీక్షలకు విద్యార్థులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు, మేధావులు అందరూ పాల్గొని ఆదోని జిల్లా సాధనకై కృషి చేయాలన్నారు. ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ కో కన్వీనర్ కృష్ణ, రఘు, ఉదయ్, ఖాజా, అఫ్రీది, నాగరాజు, రవి పాల్గొన్నారు.

హిందూ సమ్మేళన కరపత్రాలు విడుదల

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 13వ తేదిన జరగబోయే హిందూ సమ్మేళన ఆహ్వాన కర పత్రాలను ఆర్ఎస్ఎస్, హిందూ సంఘాలు కలసి విడుదల చేశాయి ఈ సందర్భంగా శుక్రవారం వీవర్స్ కాలనీలో కరపత్రాల విడుదల అనంతరం ఆర్ఎస్ఎస్ ఎమ్మిగనూరు కార్యవాహ మాచాని వినోద్ కుమార్, ఆర్ఎస్ఎస్ మండల కార్యవాహ కాసుల రాములు మాట్లాడుతూ తేరుబజారులో ఈ నెల 13వతేదీన జరుగు హిందూ సమ్మేళన మహా సభకు ముఖ్య అతిథులుగా ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీ భరత్ కుమార్ శ్రీశ్రీశ్రీ అభినవ మహంత మహాస్వామి చరణగిరి సంస్థాపన మఠం హాల్వి, శ్రీశ్రీశ్రీ సుప్రేమానంద సరస్వతి మాతాజి - చిన్మయా మిషన్ కర్నూలు, డా తిరుపతమ్మ - ప్రిన్సిపాల్ నలందా ఎడ్యుకేషనల్ సొసైటి, డా కార్తిక్ - ఆర్థోపెడిక్‌లు హాజరవుతున్నారన్నారు. హిందూవులందరూ అందరూ పాల్గొనాలని కోరారు. మాచాని శివశంకర్, జైన్, న్యాయవాది శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల బాధ్యతతోనే పిల్లలు ఉన్నత శిఖరాలకు..

● మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్‌లో ఎమ్మెల్యే బీవీ



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకోసం తల్లిదండ్రులు బాధ్యతగా ఉంటేనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మాచాని సోమప్ప జడ్పీబాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్‌లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కోసమే ఈ మెగా పేరెంట్స్ మీట్‌ను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లోను, సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులను సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల హెచ్ఎం కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ విజయకుమారి, మార్కెట్ యార్డు, కుర్ని కార్పొరేషన్, టౌన్ బ్యాంకు, చైర్మన్లు మల్లయ్య మిన్నప్ప, ఉరుకుందయ్య శెట్టి, నాయకులు మిఠాయి నరసింహులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్/పెద్దకడబూరు: ఎమ్మిగనూరు, పెద్దకడబూరు మండలాల్లోని ఆయా గ్రామాల్లో పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, విద్యార్థులకు కావాల్సిన అవసరాలపై చర్చించారు. ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధికి సహకరించాలని ఆయా పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లు కోరారు.

గోనెగండ్ల: గోనెగండ్లలోని మోడల్ స్కూల్‌లో పీటీఎం జరిగింది. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రామకృష్ణ, ఎంపీడీవో మణిమంజరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షహానా పర్వీన్, గౌస్, రహంతుల్లా రమేష్‌నాయుడు, పాల్గొన్నారు.

● విద్యతోనే పిల్లలలో నైపుణ్యం సాధించవచ్చునని అన్నారు. హెచ్ కైరవాడి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పెరెంట్స్ సమావేశం జరిగింది.ఆదోని డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి బాలకృష్ణారెడ్డి ఈవోఆర్డీ అనంతశయన పాల్గొన్నారు.

మంత్రాలయం: దేవాలయాలుగా భావించే పాఠశాలల్లో కనీస వసతులు కల్పించి విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన మెగా పీటీఎం 3.0 లో భాగంగా మంత్రాలయం జడ్పీ ఉన్నత పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఎంఈవోలు మైనుద్దీన్, రాగన్న, హెచ్ఎం విఠోభరావు, స్పెషల్ కలెక్టర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాఘవేంద్రస్వామి చిత్రపటానికి పూలమాలలువేసి విద్యార్థులచే గౌరవ స్వాగతంతో విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్‌ను పరిశీలించి అభినందించారు. క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించిన అఖిల, రాధమ్మలకు శాలువాతో సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీమిరెడ్డి, జిల్లాకార్యదర్శి సీవీ విశ్వనాథరెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్య, వైస్ఎంపీపీ రాఘవేంద్ర, కురువ మల్లికార్జున, హోటల్ పరమేశ్ పాల్గొన్నారు.

● మండలంలో జడ్పీ ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఏపీ మోడల్‌స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం 3.0 సమావేశాలు నిర్వహించారు. మాధవరం ఉన్నత పాఠశాలలో మంచాల సింగిల్ విండో అధ్యకులు రామకృష్ణ రెడ్డి, చిలకలడోణలో తహసీల్దారు రమాదేవి, ఏపీ మోడల్ స్కూల్‌లో నూర్జహన్ పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు చావడి వెంకటేష్, లక్ష్మయ్య, వరదరాజు, అశోకరెడ్డి, చాపలనగేష్, హెచ్ఎంలు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నందవరం: మండలంలోని హలహర్విలో పేరెంట్- టీచర్- మీట్(పీటీఎం) కార్యక్రమం జరిగింది. నారాయణరెడ్డి పాల్గొన్నారు. ముగతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఈరన్నగౌడు ,బార్గవ్, కేజీబీవీలో తహసీల్దారు శ్రీనివాసులు, చైర్మన్ బీమన్న, ప్రిన్సిపాల్ శైలజ, దర్మాపురంలో గోపాల్, రాయచోటిలో రామకృరెడ్డి, మాచాపురంలో కాశీంవలీ, వలీ, నదీకైరవాడిలో వీరేష్, కనకవీడులో డబ్బా ఈరన్న, జగ్గాపురంలో మాజీ ఎంపీటీసీలు చిన్న ఈరన్న, గడంగ నరసింహులు, గట్టాల రంగన్న ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపట్టిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో దావీదు, ప్రభుదాసు, దాసు, రాగప్ప, వెంకట్రాముడు, కడుబూరి, పాల్గొన్నారు.

కౌతాళం: కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కన్నడ ప్రాథమిక పాఠశాలతో పాటు కళాశాలలో పీటీఎం కార్యక్రమం జరిగింది. సురేష్ నాయుడు, వెంకటపతిరాజు, కాశీవిశ్వనాథలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్డుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోసిగి: కూటమి ప్రభుత్వంలో విద్యకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం కోసిగిలోని బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బాలికల ప్రధానోపాధ్యాయురాలు పరిమళదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే ఆయా పాఠశాలల్లో పీటీఎం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అయ్యమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, ఎంపీడీవో మహబూబ్ బాషా, ఎంఈవో బాలయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ నర్సారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్, జ్ఞానేష్, వక్రాణి వెంకటేశ్, కోసిగయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు: చిన్నారుల నృత్యాలు



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



కోసిగి: మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి



కౌతాళం: ప్రజాప్రతినిధులకు నృత్యంతో స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు



పెద్దకడబూరు: మాట్లాడుతున్న తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి



మంత్రాలయం: విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, నాయకులు



గోనెగండ్ల: మాట్లాడుతున్న రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ



నందవరం: హలహర్విలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

న్యాయం చేయాలి



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మహిళా షేరు హోల్డర్లు

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : లెదర్ సొసైటీలో షేర్ హోల్డర్స్ అయిన తమకు న్యాయం చేయాలని హనుమక్క, లక్ష్మీ డిమాండ్ చేశారు. సొసైటీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో 3వ రోజు లెదర్ సొసైటి మహిళ షేర్ హోల్డర్లు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. 70 సంవత్సరాలుగా కలగట్ల రోడ్డులోగల లెదర్ సొసైటీని దళితుల కోసం ఏర్పాటు చేసి వారి చేతి వృత్తులను చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా, ఇప్పుడు మమ్మల్ని కాదని ప్రైవేట్ వ్యక్తులను షేర్ హోల్డర్స్‌గా తీసుకొని సొసైటి చైర్మన్ మోసం చేయడం సమంజసం కాదన్నారు. లెదర్ సొసైటీ షేర్ హోల్డర్లకు న్యాయం చేయాలని లేనిచో వేలాది షేరు హోల్డర్సుతో కలసి ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. రామలక్ష్మీ, నరసమ్మ, మారెమ్మ, సునందమ్మ, సామెల్, మాజీ డైరెక్టర్ రంగన్న, రోజా ఆర్ఫ్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.

మంచాలమ్మకు విశేషాభిషేకం



మంచాలమ్మ దేవతను సుందరంగా అలంకరించిన దృశ్యం

మంత్రాలయం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసిన గ్రామదేవత మంచాలమ్మ దేవతకు మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు చేతుల మీదుగా సుగంధ ద్రవ్యాలతో విశేషాభిషేకం నిర్వహించారు. శుక్రవారం మార్గశిర పాడ్యమి శుభదినం ను పురస్కరించుకొని మఠం పీఠాధిపతి ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం: డీఎస్పీ భార్గవి



కలగోట్ల రోడ్డులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ భార్గవి

ఎమ్మిగనూరు రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణే లక్ష్యమని ఎమ్మిగనూరు రూరల్ డీఎస్పీ భార్గవి అన్నారు. శుక్రవారం కలుగోట్ల గ్రామ సమీపంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రోజురోజుకు రహదారిలో ఉన్న మలుపుల్లో ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. ప్రమాదాలను నివారించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.నిర్ణీతవేగంతో వాహనాన్ని నడపాలన్నారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రతి మలుపు దగ్గర బారికెడ్లను ఏర్పాటు చేయడమేగాక రాత్రివేళల్లో ఫేష్ వాష్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయండి



గోనెగండ్ల బాలికల హాస్టల్‌లో విద్యార్థులు పెంచుతున్న మొక్కలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్

గోనెగండ్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): బీసీ బాలికల హాస్టల్ దగ్గర కాలువ పై ఉన్న కల్వర్టు పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ ఎంపీడీవో మణిమంజరిని ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని బీసీ బాలికల హాస్టల్ ను సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థుల గదులను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థులు పెంచుతున్న కూరగాయల మొక్కలను ఆయన పరిశీలించారు. అలాగే హాస్టల్ విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే తుంగభద్ర దిగువ కాలువను దాటుకొని వెళ్లాలి అయితే దాటేందుకు సరైన దారి లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గమనించిన సబ్ కలెక్టర్ పది రోజులు లోపు కాలువ పై కల్వర్టు పనులు పూర్తి చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో మణిమంజరి, హాస్టల్ వార్డన్ శిరిషా, గ్రామ సర్పంచ్ హైమావతి, మండల సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి సహకరిస్తా - మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు



జూనియర్ కళాశాలలో కళావేదికను నిర్మించిన పూర్వ విద్యార్థిని సన్మానిస్తున్న కళాశాల బృందం

ఎమ్మిగనూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరిస్తానని టీడీపీ నాయకులు, పూర్వపు విద్యార్థి డాక్టర్ మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు అన్నారు. శుక్రవారం జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆయన సొంత ఖర్చులతో కళాశాలలో నిర్మించిన కళావేదికను ప్రారంభించారు. ఆల్‌ఫ్రెడ్ రాజును కళాశాల బృందం ఘనంగా సన్మానించారు. అలాగే మరో పూర్వ విద్యార్థి కామశే గణేష్ కళాశాలకు వాటర్ ట్యాంకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు ఎల్లప్ప, రమేష్, శ్రీనివాసులు, లుక్మాన్, శ్రీరాములు, రంగస్వామి, లక్ష్మన్న, బజారి, షఫీ, రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

కోసిగి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు డివిజన్‌లోని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కోసిగి విద్యుత్ శాఖ ఏఈ వీరేష్ తెలిపారు. ప్రత్యేక విద్యుత్ అదాలత్‌కు చైర్మన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డు జడ్జి, మధుకుమార్, శ్రీనివాస్ బాబు, విజయలక్ష్మి హాజరవుతున్నారన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా, ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని ఏఈ తెలిపారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న సీపీఐ కార్యవర్గ సభ్యుడు సుదర్శన్

కోసిగి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోసిగి సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తాయన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈ నెల 10న సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోపాల్, రైతు సంఘం నాయకులు పరుశురాముడు, సిద్దయ్య, నరసింహులు, వీరేష్, చార్లెస్, భీమయ్య అల్లయ్య ఉన్నారు.

'కార్యకర్తలకు అండగా టీడీపీ'

ఎమ్మిగనూరు రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుందని పార్టీ మండల కన్వీనర్ కేటీ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సోగనూరు గ్రామానికి చెందిన సప్పోగు నారాయణ పొలం పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగ మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. నారాయణ టీడీపీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన బీమా చెక్కును మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు దూదేకులు గౌస్‌పీరా, టీడీపీ నాయకులు జగదీష్, రాఘవేంద్ర, బోడబండ సురేష్‌చౌదరి, రాజేష్, డీలర్ ఈరన్న, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే



మంత్రాలయం ఉన్నత పాఠశాలలో తాగునీటి బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మంత్రాలయం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా ఉంటానని, కనీస వసతులు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.1.20 లక్షల ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ప్రారంభించారు. పీటీఎం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవోలు మైనుద్దీన్, రాగన్న, హెచ్ఎం విఠోభరావు, స్పెషల్ కలెక్టర్ అనురాధ, వైసీపీ మండల అధ్యక్షుడు గుర్రెడ్డి భీమిరెడ్డి, నాయకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.